విలేకరులు కావలెను
స్వర్ణసాగరం దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని
సంప్రదించండి
9440352036

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 50 | పేజీలు : 12 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | బుధవారం 19 ఫిబ్రవరి 2025 | వెల : 2-00

## ఆక్వాతో అభివృద్ధి



- ఏపీకి గ్రోత్ ఇంజన్‌గా ఆక్వా పరిశ్రమ
- టెక్నాలజీ వాడితే అద్భుత ఫలితాలు
- నూతన పద్ధతులతో 30% వృద్ధి సాధ్యం
- ఏఐతో రొయ్యల వ్యాధులు విశ్లేషించవచ్చు
- ప్రకృతి సేద్యంతో ప్రపంచవ్యాప్త డిమాండ్
- ఆక్వా రంగానికి ప్రభుత్వ ప్రాధాన్యం
- నిబంధనల ప్రకారమే సాగు చేపట్టాలి
- 'ఆక్వా టెక్ 2.0' సదస్సులో సీఎం

## ఏపీలోని యూనివర్శిటీలకు వీసీల నియామకం

### నోటిఫికేషన్ విడుదల చేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్

**స్వర్ణసాగరం అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లోని పలు యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్ల నియమిస్తూ గవర్నర్ అబ్దుల్ నజీర్ మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. విశాఖపట్నంలో ఉన్న ఆంధ్రా వర్సిటీ వీసీగా ప్రొఫెసర్ జి.పి.రాజశేఖర్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన ఐఐటీ ఖరగ్‌పూర్‌లో గణితశాస్త్ర ఆచార్యునిగా చేస్తున్నారు. కాకినాడ జేఎన్టీయూ వీసీగా ప్రొఫెసర్ సీఎస్ఆర్‌కే ప్రసాద్‌ను నియమించారు. ప్రస్తుతం ఆమన వరంగల్ నిట్‌లో సివిల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్‌గా ఉన్నారు. యోగి వేమన వర్సిటీకి వీసీగా ప్రొఫెసర్‌గా పి.ప్రకాశ్‌బాబు నియమితులయ్యారు. ప్రస్తుతం ఈయన హెచ్‌సీయూ, స్కూల్ ఆఫ్ లైఫ్‌సైన్సెస్‌లో బయో టెక్నాలజీలో సీనియర్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. వీరంతా మూడేళ్లపాటు ఆయా వర్సిటీలకు వీసీగా కొనసాగనున్నారు. నూతనంగా నియమించిన - మిగతా3లో



## అద్భుతంగా కుంభమేళా

- సనాతన ధర్మంపై కామెంట్లు చేయడం ఈజీనే... కానీ...!
- మహా కుంభ్ ను మృత్యు కుంభ్ అని పేర్కొన్న మమతా బెనర్జీ
- హిందూ మతంపై చాలా సులభంగా కామెంట్లు చేస్తుంటారన్న పవన్
- ఇతర మతాలపై ఇలా వ్యాఖ్యలు చేయరని వెల్లడి
- దుర్ఘటనలు జరగాలని ఎవరూ కోరుకోరు కదా అని స్పష్టీకరణ
- యోగి సర్కారు కుంభమేళాను అద్భుతంగా నిర్వహిస్తోందని కితాబు
- కుంభమేళాలో పుణ్యస్నానం ఆచరించిన పవన్ కల్యాణ్.
- భార్య అన్నా లెజినోవా, కుమారుడు అకిరా నందన్‌లతో కలిసి వచ్చిన పవన్



**స్వర్ణసాగరం ప్రయాగరాజ్**

యూపీలోని ప్రయాగరాజ్ లో కుంభమేళాలో పాల్గొన్న సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను జాతీయ మీడియా పలకరించింది. పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మహా కుంభ్ ను మృత్యు కుంభ్ గా అభివర్ణించడం పట్ల పవన్ స్పందించారు. ఈ వ్యాఖ్యలు చాలా తప్పు అని ఖండించారు. "సనాతన ధర్మంపై, హిందూ ధర్మంపై చాలా సులభంగా వ్యాఖ్యలు చేస్తుంటారు... అదే మన నాయకులతో వచ్చిన సమస్య. వారు హిందూ మతంపై చేసినంత సులభంగా ఇతర మతాలపై వ్యాఖ్యలు చేయరు. ఇలాంటి ధోరణి ఉన్న నాయకులతో కష్టమే. తమ వ్యాఖ్యలతో కోట్లాది మంది ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నామని వాళ్లు తెలుసుకోరు. కుంభమేళాలో కొన్ని ఘటనలు జరిగాయంటే అది నిర్వహణా వైఫల్యం అనలేం. కోట్లాది మంది తరలివచ్చే - మిగతా3లో



## అర్ధరాత్రి నిర్ణయం సరికాదు

- సీఈసీ ఎంపికపై విపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు
- సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హెూం మంత్రి అమిత్‌షా అర్ధరాత్రి వేళ నిర్ణయం తీసుకోవడం అగౌరవప్రదమైన చర్య
- కార్యనిర్వాహక వర్గం జోక్యం లేని స్వతంత్ర ఎలక్షన్ కమిషన్‌లో ఎన్నికల సంఘం కమిషనర్, ప్రధాన ఎన్నికల కమిషన్‌ను ఎంపిక చేసే ప్రక్రియ కీలకం.

## ఎల్లకాలం టీడీపీ అధికారంలో ఉండదు



- తప్పు చేసిన వారిని బట్టలూడదీసి నిలబెడతాం
- ఏపీలో దిగజారిపోయిన లా అండ్ ఆర్డర్
- తప్పు చేయకపోయినా వల్లభనేని వంశీని అరెస్టు చేశారు
- టీడీపీ ఫిర్యాదులో ఆయన పేరు ఎక్కడా లేదు
- జైలులో వంశీతో ములాఖత్ తర్వాత మీడియాతో వైసీపీ అధినేత జగన్

**స్వర్ణసాగరం విజయవాడ**

అధికారంలోకి వచ్చాక తప్పు చేసిన వారినెవ్వరినీ వదలిపెట్టనని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి హెచ్చరించారు. అరెస్టు అయి ప్రస్తుతం విజయవాడ జైలులో ఉన్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీతో జగన్ మోహన్‌రెడ్డి మంగళవారం ములాఖత్ అయ్యారు. అనంతరం అక్కడే ఆయన మీడియాతో మాట్లాడారు.. అన్యాయాలు చేసిన వారిని బట్టలూడదీసి నిలబెడతామని వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కూలిపోతోందని, ప్రతీ చోటా కేసులు పెట్టి బెదిరిస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబుకు వల్లభనేని వంశీని చూస్తే ఆక్రోశం వస్తోందని వైయస్ జగన్ పేర్కొన్నారు. వంశీపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేశారు. - మిగతా3లో




## బలప్రదర్శనకు జనసేన

- మార్చి 14న పెద్ద ఎత్తున ఆవిర్భావ వేడుకలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నారు.
- ఎన్నికల్లో విజయం తర్వాత నిర్వహించనున్న తొలి ఆవిర్భావ సభ కావడంతో పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది
- ఏపీలో కూటమి ప్రభుత్వం పగ్గాలు చేపట్టడంలో జనసేన కీలకంగా వ్యవహరించిందన్నది బహిరంగ రహస్యమే

**స్వర్ణసాగరం విజయవాడ**

జనసేన ఆవిర్భావ వేడుకలు పిఠాపురంలో జరగనున్నాయి. మార్చి 14న పెద్ద ఎత్తున ఆవిర్భావ వేడుకలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నారు. ఈ సంధర్భంగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యేలా జనసేన అధినాయకత్వం ప్రణాళిక రూపొందించింది. ఎన్నికల్లో విజయం తర్వాత నిర్వహించనున్న తొలి ఆవిర్భావ సభ కావడంతో పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇంతకు ఈ సభ బలనిరూపణ కోసమా? వాస్తవంగా ఆవిర్భావ సభనే అంటూ రాజకీయ విశ్లేషకులు పెద్ద స్థాయిలో చర్చ సాగిస్తున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం పగ్గాలు చేపట్టడంలో జనసేన కీలకంగా వ్యవహరించిందన్నది బహిరంగ రహస్యమే. వెంటిలేటర్ పై ఉన్న టీడీపీకి బీజేపీతో జతచేయించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఊపిరి అందించారని పలువురి అభిప్రాయం. ఇదే మాటను పలుమార్లు టీడీపీ అధినేత చంద్రబాబు కూడా చెప్పకనే చెప్పారు. అయితే కూటమి ఏకంగా 164 సీట్లలో - మిగతా3లో

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No : APTEL/2020/15906



# అక్రమ వలసదారులను ఎలా గుర్తిస్తారంటే



**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను ఆ దేశం నుంచి పంపిస్తున్నారు. ఇందుకోసం దేశమంతా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే వందల మందిని తరలించారు. ఇటీవలే 312 మందితో భారత్‌కు కూడా ఓ విమానం వచ్చింది. ఇందులో గుజరాత్, హరియాణా, పంజాబ్‌లకు చెందిన అక్రమ వలసదారులు ఉన్నారు. వారంతా స్వదేశానికి వచ్చారు. అమెరికా ఎవరిని బహిష్కరిస్తుంది.. మళ్లీ వారు అక్కడకు వెళ్లొచ్చా అన్న సందేహాలు కూడా కలుగుతున్నాయి. అమెరికా నుంచి ఎవరిని బహిష్కరిస్తున్నారనే వివరాలను మైగ్రేషన్ పాలసీ రిపోర్టు కొన్ని వివరాలు వెల్లడించింది. అనధికారికంగా ఉంటున్నవారినే బహిష్కరిస్తారని చాలా మంది భావిస్తున్నారు. అయితే దేశంలో చట్టబద్ధంగా నివసిస్తూ సిటిజన్‌షిప్ పొందని వలసదారులు కూడా కొన్ని పరిస్థితుల్లో బహిష్కరణకు గురికావొచ్చు. అనధికారిక వలసదారులు, అక్రమంగా అమెరికాలోకి ప్రవేశించిన వారు, వీసా గడువు ముగిసినా దేశంలో ఉంటున్నవారిని వారి దేశాలకు పంపించవచ్చు. తాత్కాలిక వీసాపై అమెరికాకు వెళ్లి అక్కడే నిబంధనలకు విరుద్ధంగా ఉంటున్నవారిని కూడా బహిష్కరిస్తుంది. అక్రమ వలసదారులే కాకుండా అమెరికాలోని గ్రీన్‌కార్డు హోల్డర్లు, తాత్కాలిక వీసా హోల్డర్లు కూడా బహిష్కరణకు గురికావొచ్చు. అయితే ఈ కోవలోకి వచ్చే వక్తులు నేరాలకు పాల్పడినట్లు నిరూపణ కావాలి. ఈ నేరాలలో తాగి వాహనం నడపడం, అనుమతి లేకుండా ఆయుధాలతో దొరికిపోవడం, డ్రగ్స్ తీసుకోవడం, తిరగడం, హింసాత్మక నేరాలకు పాల్పడడం వంటివి ఉన్నాయిఅనైతిక చర్యలతో కూడిన నేరానికి పాల్పడిన వ్యక్తిని బహిష్కరించడానికి రెండు మార్గాలు ఉన్నాయి. మొదటిది అమెరికాలో నివసించిన మొదటి ఐదేళ్లలో అనైతికంగా భావించే నేరానికి పాల్పడడం, రెండోది వేర్వేరు కేసుల్లో రెండు లేదా అంతకన్నా ఎక్కువ అనైతిక నేరాలకు పాల్పడడం, రెండోదానికి కాలపరిమితి లేదు. అయితే అనైతిక చర్యలతో కూడిన నేరం అంటే ఏమిటో స్పష్టమైన నిర్వచనం లేదు. ఈ విషయంపై అమెరికా కోర్టులు ఎప్పటికప్పుడు తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నాయి. వీటిలో మోసం, వ్యక్తులు లేదా ఆస్తికి హాని కలిగించే ఉద్దేశం, మరణ లేదా దోపిడీకి కారణమయ్యే వారు, భార్యాభర్తల మధ్య హింస మొదలైనవి.అమెరికా ఇమిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ)కు చెందిన ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ రిమూవల్ ఆపరేషన్స్ (ఈఆర్వో) అధికారులు ఆ దేశంలో వలస చట్టాలను అమలు చేసే పనిలో ఉంటారు. ఈ అధికారులు నేషనల్ సెక్యూరిటీ వ్యవహారాలు చూస్తుంటారు. ఇమిగ్రేషన్ అమలు ప్రక్రియ అన్ని దశలను ఈఆర్వో నిర్వహిస్తుంది. ఇమిగ్రేషన్ అమలు ప్రక్రియ అన్ని దశలను ఈఆర్వో నిర్వహిస్తుంది. బహిష్కరణకు అర్హత ఉన్నవారి గుర్తింపు, అరెస్టు, నిర్భంధం, వారి దేశాలకు పంపిచే ప్రక్రియ తదితరాలు ఉంటాయి.ఇక బహిష్కరణకు అర్హులైన వ్యక్తులను గుర్తించడానికి లక్ష్య(టార్గెటెడ్), గూఢచార కార్యకలాపాలను ఈఆర్వో నిర్వహిస్తుంది. క్రిమినల్ అరెస్ట్ వారెంట్‌లను అమలుఏయడం, బహిష్కరణకు అర్హత ఉన్న వ్యక్తుల అరెస్టులతోపాటు ఇమ్మిగ్రేషన్ సంబంధిత క్రిమినల్ చర్యల కోసం ప్రాజిక్యూషన్ ప్రారంభించే అధికారం ఈఆర్వోకు ఉంది. ఈఆర్వో విభాగం అదుపులోకి తీసుకున్న వ్యక్తులను ప్రధానంగాఎండు వర్గాలుగా విభజిస్తారు. ఒకటి అమెరికా పౌరసత్వం ఉన్నవారు, రెండోది అమెరికాలో వారి నేర చరిత్ర ఆధారంగా నిర్ణయిస్తారు..

**అమెరికాలో అమ్మకానికి ఇళ్లు**

**90 రోజుల్లో 1200 ఇళ్లు**

అగ్రరాజ్యం అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు. జనవరి 20న ఆయన బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు నుంచే ఆయన ఎన్నికల హామీలు నెరవేర్చడంపై దృష్టిపెట్టారు. ఈ క్రమంలోనే మేక్ అమెరికా గ్రేట్ ఎగై న్ నినాదంతో ముందుకు వెళ్తున్నారు. ట్రంప్ నిర్ణయాలతో ప్రపంచ దేశాలు ఇబ్బంది పడుతున్నాయి. ప్రధానంగా అక్రమ వలసదారులను ఖైదీల్లా స్వదేశాలకు పంపుతున్నారు. జన్మతః సిటిజన్‌షిప్ రద్దు చేశారు. మరోవైపు కెనడా, మెక్సికో, చైనా దిగుమతులపై 25 శాతం సుంకాలు విధించారు. స్టీల్, అల్యూమినియం దిగుమతిపైనా భారీగా పన్ను విధించారు. ట్రంప్ నిర్ణయాలతో ప్రపంచదేశాలతోపాటు అమెరికాలో ఉంటున్న విదేశీయులు ఇబ్బంది పడుతున్నారు. ఆ దేశ ప్రజలు కూడా భయపడుతున్నారు. దీంతో వాషింగ్టన్ డీసీలో రియల్ ఎస్టేట్ మార్కెట్ పతనం అవుతోంది. దీంతో వేల ఇళ్లను అమ్మకానికి ఉంచారు.అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీలో 14 రోజుల్లో 4,271 కన్నా ఎక్కువ ఇళ్లను అమ్మకానికి ఉంచారు. ఈవిషయాన్ని ఒక ఎక్స్ యూజర్ సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. ఎలుకలు పారిపోతున్నాయి. అని కాప్షన్ ఇచ్చాడు. నగరవాసులు తమ వసుత్వులు సర్దుకుని సామూహికంగా నగరం విడిచి వెళ్లిపోతున్నారని తెలిపారు. ఈ వలసలకు కారణం ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ అని స్థానికులు చెబుతున్నారు. నగరంలో, చుట్టుపక్కలక అమ్మకానికి ఉన్న 14,825 ఇళ్లను చూపించే ఫొటోలు కూడా సోషల్ మీడియాలో షేర్‌చేశారు. నగరంలో 500లకుపైగా ఇళ్లు, రూ.8 కోట్లకన్నా ఎక్కువ ధరకు అమ్మకానికి ఉన్నాయి వెల్లడించారు. అమెరికన్లను సురక్షితంగా ఉంచే విధానాలపై పనిచేసే థింక్ ట్యాంక్ అయిన సెంటర్ ఫర్ సెక్యూరిటీ పాలసీలో పనిచేస్తున్న సీనియర్ విశ్లేషకుడు తెలిపారు.ఆన్‌లైన్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ప్లేస్ అయిన జిల్లోలో అమ్మకానికి ఉన్న ఇళ్ల జాబితాను మరో ఎక్క యూజర్ షేర్ చేశాడు. ఏడు రోజుల్లో 201, 14 రోజుల్ల 378, 30 రోజుల్లో 706, 90 రోజుల్లో 1,198 కొత్త ఇళ్లు అమ్మకానికి వచ్చినట్లు వివరించాడు. దీనికి సంబంధించిన కొన్ని ఫొటోలను కూడా ఎక్స్‌లో పోస్టు చేశాడు. అక్రమ వలసదారులను తరలిస్తుండడంతో వారంతా అప్పటికే కొనుగోలు చేసిన ఇళ్లను అమ్మకానికి పెట్టి వెళ్లిపోతున్నారు. దీంతో ఇళ్ల అమ్మకాలు పెరుగుతున్నాయి.

# ఆసియాను శాసిస్తున్న ఇండియన్ బిలీయనీర్స్



**న్యూఢిల్లీ :** ఆసియాలోని సంపద చార్టులలో భారతీయులు ఆధిపత్యం చెలాయిస్తున్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ కొన్నేళ్లుగా అగ్రస్థానంలో ఉంటున్నారు. తాజాగా ఈ జాబితాలో పలు భారతీ కుటుంబాలు కూడా చేరాయి.ప్రపంచంలో అత్యంత ధనవంతుడు టెస్లా, స్పేస్ ఎక్, ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్. ప్రస్తుతం డోస్ చైర్‌పర్సన్‌గా కూడా ఉన్నారు. ఆయనతో అనేక మంది పోటీ పడుతున్నారు. కానీ, రెండేమూడేళ్లుగా మస్కే అగ్రస్థానంలో ఉంటున్నారు. ఇక ఆసియా ధనవంతుల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ టాప్ వన్‌లో ఉన్నారు. ఆయనతో అనేక మంది పోటీ పడుతున్నా.. అగ్రస్థానంలో అంబానీ కుటుంబమే ఉంది. తాజాగా బ్లూమ్‌బెర్గ్ ఆసియాలో అత్యంత సంపన్నులైన 20 జాబితా విడుదల చేసింది. ఇందులో ఆరుగురు భారతీయులు ఉన్నారుఅంబానీ కుటుంబం 90.5 బిలియన్ డాలర్ల సంపదతో బ్లూమ్‌బెర్గ్ చార్టులలో అగ్రస్థానంలో ఉంది. ఈ కుటుంబానికి చెందిన ప్రధాన సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్. దివంగత పారిశ్రామికవేత్త ధీరూభాయ్ అంబానీ కుమారుడు ముఖేష్ అంబానీ నేతృత్వంలో ఈ సంస్థ ఉంది. అతని నివాసం, 27 అంతస్తుల భవనం, ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఖరీదైన ప్రైవేట్ నివాసంగా పిలువబడుతుంది.జాబితాలో రెండోస్థానంలో థాయిలాండ్‌లోని చీరవనాంట్ కుటుంబం, మొత్తం సంపద 42.6 బిలియన్ డాలర్లు. ఇది అంబానీల సంపదలో సగం కంటే తక్కువ. ఈ కుటుంబం ఆహారం, రిటైల్ మరియు టెలికాం యూనిట్లను నిర్వహించే చారోయెన్ పోక్‌ఫాండ్ గ్రూప్‌ను కలిగి ఉంది. బ్యాంక్ సెంట్రల్ ఆసియాతో వారి విజయం, పొగాకు వ్యాపారంతో వారి ప్రారంభం కారణంగా ఇండోనేషియాకు చెందిన హార్టోనో కుటుంబం 42.2 బిలియన్ల డాలర్ల సంపదతో తదుపరి స్థానంలో ఉంది. జాబితాలో నాల్గవ స్థానంలో భారతదేశానికి చెందిన మిస్త్రీ కుటుంబం ఉంది, ఈ కుటుంబం సంపద 37.5 బిలియన్ల డాలర్లు. ఈ కుటుంబానికి చెందిన షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ ఇంజనీరింగ్ నిర్మాణంతో సహా బహుళ రంగాలలో పనిచేస్తుంది. భారతదేశంలోని అతిపెద్ద సమ్మేళన సంస్థలలో ఒకటైన టాటా గ్రూప్‌లో ఈ కుటుంబం గణనీయమైన వాటాను కలిగి ఉంది.ఐదవ స్థానంలో హాంకాంగ్‌లోని అతిపెద్ద రియల్ ఎస్టేట్ డెవలపర్‌లలో ఒకటైన సన్ హంగ్ కై ప్రాపర్టీస్‌ను కలిగి ఉన్న హాంకాంగ్‌కు చెందిన క్వాక్ కుటుంబం ఉంది. ఈ కుటుంబ సంపద 35.6 బిలియన్ల డాలర్లుతైవాన్‌కు చెందిన త్సాయ్ కుటుంబం 30.9 బిలియన్ల డాలర్లతో ఆరవ స్థానంలో ఉంది. ఈ కుటుంబ సంపద ప్రధానంగా కాథే లైఫ్ ఇన్సూరెన్స్ మరియు ఫుబన్ ఇన్సూరెన్స్ నుండి వచ్చింది, అదే సమయంలో రియల్ ఎస్టేట్ మరియు టెలికాం వంటి ఇతర రంగాలలోకి కూడా విస్తరించింది.భారతదేశానికి చెందిన జిందాల్ కుటుంబం 28.1 బిలియన్ల డాలర్ల నికర విలువతో ఏడవ స్థానంలో ఉంది. ఇది ఉక్కు, శక్తి, సిమెంట్ మరియు క్రీడలు వంటి రంగాలలో వ్యాపార ప్రయోజనాలను కలిగి ఉన్న ప్రసిద్ధ ??క జిందాల్ గ్రూప్‌ను కలిగి ఉంది.థాయ్‌లాండ్‌కు చెందిన యూవిధ్య కుటుంబం ఎనిమిదో స్థానంలో నిలిచింది, వీరికి టీసీపీ గ్రూప్ ఉంది. వీరి సంపద 25.7 బిలియన్ల డాలర్లు. ఈ గ్రూప్ రెడ్ బుల్ అనే ఎనర్జీ డ్రింక్‌ను ప్రపంచవ్యాప్తంగా మార్కెట్ చేస్తుంది.బిర్లా కుటుంబం జాబితాలో తొమ్మిదవ స్థానంలో ఉంది. 23.0 బిలియన్ల డాలర్ల నికర విలువతో, ఆదిత్య బిర్లా గ్రూప్ ఆర్థిక సేవలు, మెటల్ మరియు రిటైల్ వంటి పరిశ్రమలలో ఆసక్తిని కలిగి ఉంది.శామ్‌సంగ్‌ను నడుపుతున్న దక్షిణ కొరియాకు చెందిన లీ కుటుంబం 22.7 బిలియన్ల డాలర్ల సంపదతో జాబితాలో పదవ స్థానంలో నిలిచింది.అలాగే, బజాజ్, హిందూజా కుటుంబాలు వరుసగా 20.1 బిలియన్లు 15.2 బిలియన్ల డాలర్ల నికర విలువతో ప్రపంచ వ్యాపార వేదికపై భారతదేశం ప్రభావాన్ని ప్రదర్శిస్తూ టాప్ 20లో ఉన్నాయి.

# సీఎంతో విభేదాలపై ఏక్‌నాథ్ షిండే కీలక వ్యాఖ్యలు



**ముంబై:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌కు, ఆయన డిప్యూటీ ఏక్‌నాథ్ షిండేకు మధ్య 'ప్రచ్ఛన్న యుద్ధం' జరుగుతోందా? 20 మంది శివసేన వర్గం ఎమ్మెల్యేల భద్రతను 'వై ప్లస్' క్యాటగిరికి తగ్గించడం, రాయ్‌గఢ్, నాసిక్‌లకు ఇన్‌చార్జుల నియామకంపై షిండే శివసేన అభ్యంతరం తెలవడం వంటి వరుస పరిణామాల నేపథ్యంలో ఇద్దరి మధ్యా వ్యవహారం చెడిందనే ఊహాగానాలు ఉపందుకుంటున్నాయి. దీనిపై ఏక్‌నాథ్ షిండే ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. సీఎం, డిప్యూటీ సీఎం మధ్య "కోల్డ్ వార్" నడుస్తున్నట్టు మీడియాలో వస్తున్న వార్తలపై షిండే స్పందిస్తూ, తమ మధ్య ఎలాంటి "కోల్డ్ వార్" లేదన్నారు. "థండా థండా కూల్ కూల్" అని నవ్వుతూ సమాధానమిచ్చారు. "ఎలాంటి కోల్డ్ వార్ లేదు. మాదేమీ మహా వికాస్ అఘాడి (విపక్ష కూటమి) కాదు, ఇండి కూటమి కాదు. రాష్ట్ర ప్రగతి కోసం మేము సమష్టిగా పనిచేస్తున్నాం" అని ఏక్‌నాథ్ షిండే వివరణ ఇచ్చారు.

20 మంది ఎమ్మెల్యేల భద్రత కుదింపు

సీఎం ఫడ్నవిస్ నేతృత్వంలో రాష్ట్ర హోం శాఖ ఇటీవల శివసేనకు చెందిన 20 మంది అధికార ఎమ్మెల్యేల 'వై' కేటగిరి భద్రతను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. బీజేపీ, ఎన్‌సీపీ అజిత్ పవార్ వర్గం ఎమ్మెల్యేల భద్రతను కూడా తగ్గించనుంది. అయితే షిండే వర్గంతో పోలిస్తే ఈ సంఖ్య చాలా తక్కువనే చెప్పాలి.

## మహా కుంభ్‌కాదు.. మృత్యుకుంభ్'



**కోల్‌కతా :** పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఉత్తరప్రదేశ్‌లో కొనసాగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సంగమం 'మహాకుంభ మేళా'ను మహా కుంభ్ కాదు.. మృత్యుకుంభ్ అని వ్యాఖ్యానించారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఇవాళ అసెంబ్లీలో మమతా బెనర్జీ కుంభమేళాలో జరిగిన తొక్కిసలాటపై స్పందించారు. 'కుంభమేళాకు వెళ్లి భక్తులు ప్రాణాలు కోల్పోతున్నారు.. యూపీ సర్కార్ వీఐపీల కోసమే ఏర్పాట్లు చేసింది. సామాన్యుల కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు.నేను మహా కుంభమేళాను గంగామాతకు గౌరవ సూచికంగా భావిస్తున్నాను. కానీ పేదలకు కనీస సదుపాయాలు లేవు. వీఐపీల కోసం మాత్రమే ఏర్పాట్లు చేశారు. తొక్కిసలాటలో మరణించిన బాధిత కుటుంబాలకు ఇప్పటి వరకు ఎలాంటి ఎక్స్‌గ్రేషియా అందలేదు. పోస్ట్‌మార్టం చేయకుండా మృతదేహాల్ని వారి కుటుంబాలకు అప్పగించారు. పోస్టుమార్టం చేసి, డెత్ సర్టిఫికెట్ జారీ చేస్తేనే కదా ప్రభుత్వం నుంచి ఎక్స్‌గ్రేషియా అందేది. బాధిత కుటుంబాలు ఇప్పుడు ఎక్స్ గ్రేషియా ఎలా పొందుతారు' అని ప్రశ్నించారు. కాగా, ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13 ప్రారంభమైన మహాకుంభ మేళా 45 రోజులపాటు అంటే ఫిబ్రవరి 26వరకు కొనసాగనుంది.

## అర్ధరాత్రి నిర్ణయం సరికాదు



**న్యూఢిల్లీ:** భారత ప్రధాన ఎన్నికల కమిషన్‌గాజ్ఞానేశ్ కుమార్ ఎంపికైన కొద్ది గంటలకే ఎంపిక కమిటీలో సభ్యుడైన విపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. సీఈసీ ఎంపికపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై విచారణ జరుగుతుండగానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షా అర్ధరాత్రి వేళ నిర్ణయం తీసుకోవడం అగౌరవప్రదమైన చర్య అవుతుందన్నారు. సామాజిక మాధ్యమం "ఎక్స్" వేదికగా రాహుల్ తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. "సీఈసీ ఎంపిక కమిటీ సమావేశంలో మోదీ, అమిత్‌షాకు అభ్యంతరాల నివేదకను అందజేశాను. కార్యనిర్వాహక వర్గం జోక్యం లేని స్వతంత్ర ఎలక్షన్ కమిషన్‌లో ఎన్నికల సంఘం కమిషనర్, ప్రధాన ఎన్నికల కమిషన్‌ను ఎంపిక చేసే ప్రక్రియ కీలకం. ఎంపిక కమిటీ నుంచి సీజేఐను తొలగించడం ద్వారా మోదీ ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించింది. ఇది ఎన్నికల ప్రక్రియ సమగ్రతపై లక్షలాది మంది ఓటర్ల ఆందోళనకు కారణమవుతోంది" అని రాహుల్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జాతి నిర్మాతల సిద్ధాంతాలకు కట్టుబడటం, ప్రభుత్వాన్ని జవాబుదారీని చేయాల్సిన బాధ్యత ఒక ప్రతిపక్ష నేతగా తనకు ఉందని రాహుల్ చెప్పారు. కమిటీ కూర్పు, ప్రక్రియను సుప్రీంకోర్టులో సవాలు చేస్తూ వేసిన పిటిషన్‌పై మరో 48 గంటల్లోనే విచారణ జరగాల్సి ఉండగా రాత్రికి రాత్రి ప్రధాని, హోం మంత్రి నిర్ణయం తీసుకోవడం సరికాదని అన్నారు. కాగా, కాంగ్రెస్ పార్టీ సైతం సోమవారంనాడు ఇదే రకమైన డిమాండ్ చేసింది. సీఈసీ ఎంపిక ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై ఈనెల 19న తుది తీర్పు రానుందనీ, అంతవరకూ సీఈసీ నియామక ప్రక్రియను వాయిదా వేయాలని ఆ పార్టీ కోరింది. అయితే, యథాప్రకారం భారత ఎన్నికల సంఘం నూతన సారథిగా జ్ఞానేష్ కుమార్, ఎలక్షన్ కమిషనర్‌గా వివేక్ జోషి పేర్లను త్రిసభ్య కమిటీ ఖరారు చేసింది. ఆ పేర్లను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కమిటీ పంపగా ఆమె వెంటనే ఆమోదించారు

## ఢిల్లీ సీఎం ప్రమాణానికి కేజ్రీవాల్‌కు ఆహ్వానం



**న్యూఢిల్లీ:** దేశరాజధాని ఢిల్లీలో నూతన ప్రభుత్వం ఏర్పాటుకు బీజేపీ జోరుగా సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ నేత కేజ్రీవాల్‌ను సీఎం ప్రమాణ స్వీకార మహోత్సవానికి పిలుస్తారా లేదా అనే ప్రశ్న చాలామంది మదిలో మెదులుతోంది. ఇప్పుడు దీనికి సమాధానం దొరికింది. బీజేపీ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం ఆమ్ ఆద్మీ పార్టీ సమన్వయకర్త, మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను, మరో మాజీ ముఖ్యమంత్రి ఆతిశీని ఈ కార్యక్రమానికి ఆహ్వానించనున్నారు. నూతన సీఎం ప్రమాణస్వీకారోత్సవానికి ఢిల్లీలోని లక్షమంది చోటామోటా నేతలను బీజేపీ ఆహ్వానించనుందని తెలుస్తోంది. అయితే కొత్త సీఎం ఎవరనేది బీజేపీ అధిష్టానం ఇంకా ప్రకటించలేదు. అయినప్పటికీ ప్రమాణస్వీకారానికి సన్నాహాలు ముమ్మరమయ్యాయి. బీజేపీ నేతలు వినోద్ తావ్డే, తరుణ్ చుగ్, వీరేంద్ర సచ్‌దేవ్ తదితరులు ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాల్లోని ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులను ప్రత్యేకంగా ఆహ్వానించనున్నారు. ఫిబ్రవరి 19న జరగబోయే బీజేపీ ఎమ్మెల్యేల సమావేశంలో ఢిల్లీ సీఎంగా ఎవరిని ఎంపిక చేయనున్నారనేది వెల్లడికానుంది. తొలుత ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 19న నిర్వహించాలని బీజేపీ అధిష్టానం భావించింది. తరువాత ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 20న నిర్వహించాలని నిశ్చయించారు. ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి పేరుపై తుది నిర్ణయం తీసుకునేందుకు బీజేపీ కేంద్ర పరిశీలకులను నియమించనున్నదని సమాచారం. ఈ పరిశీలకులు ఢిల్లీ అసెంబ్లీ ఎమ్మెల్యేల నుంచి అభిప్రాయాలను స్వీకరిస్తారు. వీటి ఆధారంగా పార్టీ ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి పేరును ప్రకటిస్తుంది. కాగా ముఖ్యమంత్రి రేసులో న్యూఢిల్లీ ఎమ్మెల్యే ప్రవేశ్ వర్మ, ఢిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షుడు విజేందర్ గుప్తా, రేఖ గుప్తా, సతీష్ ఉపాధ్యాయ్ పేర్లు ముందు వరుసలో ఉన్నాయని తెలుస్తోంది.

# ఎల్లకాలం టీడీపీ అధికారంలో ఉండదు

-మొదటిపేజీ తరువాయి

ఈ కేసులో గన్నవరం టీడీపీ కార్యాలయంలో దాడి జరిగిందని చెప్పి ఫిర్యాదు చేసిన సత్యవర్ధన్ అనే వ్యక్తి గన్నవరం టీడీపీ ఆఫీస్ లో పనిచేస్తున్న ఈ వ్యక్తి సాక్షాత్తు తానే జడ్జ్ గారి సమక్షంలో, జడ్జ్ ఇచ్చిన సమన్లతో, పోలీసుల నుంచి సమన్లు అందుకుని, న్యాయస్థానం ముందుకు వచ్చి జడ్జ్ ముందు హాజరై వాగ్మూలం ఇచ్చారు. ఆ వాగ్మూలంలో ఆయన వంశీ ఎలాంటి తప్పు చేయలేదని చెప్పినప్పటికీ కూడా వంశీపై తప్పుడు కేసును బనాయించారు. 2023, ఫిబ్రవరి 19న మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయంలో పట్టాభి అనే వ్యక్తితో వంశీపై భరించలేని విధంగా చంద్రబాబు బూతులు తట్టించారు. మర్నాడు ఫిబ్రవరి 20న చంద్రబాబు నేరుగా గన్నవరంకు పట్టాభిని పంపారు. అక్కడ పట్టాభి మళ్ళీ ప్రెస్ మీట్ పెట్టి వల్లభనేని వంశీని తిట్టారు. అ తర్వాత అక్కణ్నుంచి ఒక ప్రదర్శనగా వెళ్లి వైయస్ఆర్‌సీపీ కార్యాలయం చేరుకుని అక్కడ, శీనయ్య అనే దళిత సర్పంచ్‌పై దాడి చేశారు. దాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసిన గన్నవరం సీఐ కనకారావుపైనా టీడీపీ మూకలు దాడి చేశాయి. పట్టాభి, ఆయన అనుయాయులు సీఐ కనకారావు తల పగలగొట్టారు. ఆ ఘటన తర్వాత పోలీసులు ఇరువర్గాలపై కేసు నమోదు చేశారు. అయితే అప్పుడు మేమే అధికారంలో ఉన్నా ఏకపక్షంగా వ్యవహరించలేదు. పోలీసులు సుమోటోగా తెలుగుదేశం వారితో పాటు వైయస్ఆర్ సీపీ వారిపైనా కూడా కేసులు పెట్టారు. అందులో ఎక్కడా వల్లభనేని వంశీ పేరు లేదు. కారణం వంశీ ఘటనా స్థలంలో లేరు.



ఇది జరిగిన రెండు రోజుల తరువాత గన్నవరం టీడీపీ ఆఫీస్‌లో డీటీపీ ఆపరేటర్‌గా పని చేస్తున్న సత్యవర్ధన్ అనే దళిత యువకుడిని మంగళగిరిలోని టీడీపీ ఆఫీస్ కు చంద్రబాబు మనుషులు పిలిపించారు. అక్కడ సత్యవర్ధన్ తో తెల్లకాగితంపై సంతకం తీసుకుని మరో ఫిర్యాదు ఇప్పించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. ఆ కేసులోనూ ఎక్కడా వంశీ పేరు లేదు. కారణం వంశీ ఆ ఘటనా స్థలంలో లేరు కాబట్టి. 2023 ఫిబ్రవరి 23న పోలీసులు సత్యవర్ధన్ నుంచి 161 స్టేట్ మెంట్ రికార్డు చేశారు. ఈ స్టేట్‌మెంట్ లో కూడా ఎక్కడా వంశీ పేరు లేదు. ఘటన జరిగినప్పుడు తాను అక్కడ నుంచి వెళ్ళిపోయాను అని కూడా చెప్పారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడగానే వంశీని టార్గెట్ చేయడం మొదలుపెట్టారు. 2024 జూలై 10న ఆ కేసు రీఓపెన్ చేశారు. వంశీపై చంద్రబాబు పెట్టుకున్న ఆక్రోశం, కోపం ఏ స్థాయిలో ఉందంటే, ఎలాగైనా సరే వంశీని ఈ కేసులో ఇరికించాలని, వంశీ ఘటనా స్థలంలో లేకపోయినా కూడా, ఆయన్ను ఈ కేసులో 71వ నిందితుడిగా చేర్చారు. మొత్తం 94 మందిపై కేసు పెడితే, నెలలు తరబడి వైయస్ఆర్ సీపీ వారిని వేధించాలని ఇంకా 44 మందికి బెయిల్ రాకుండా చంద్రబాబు అడ్డుకుంటున్నారు. ఈ కేసులో ఫిర్యాదుదారుగా ఉన్న సత్యవర్ధన్ మేజిస్ట్రేట్ ముందు హాజరై వాగ్మూలం ఇస్తే, మిగతా వారికి కూడా బెయిల్ వస్తుందనే ఉద్దేశంతో చంద్రబాబు, లోకేశ్, పోలీసులు కలిసి కుట్రపన్నారు. ఒక మనిషి తప్పు చేస్తే అతడిని శిక్షిస్తే పోలీసులకు ఒక గౌరవం ఉంటుంది. కానీ నేడు రాష్ట్రంలో తమకు నచ్చని వారిపై దొంగ సాక్ష్యాలు సష్టించి, దొంగ కేసులు పెట్టి నెలల తరబడి జైలులో పెడుతున్నారు.

**పోలీసులూ గుర్తుంచుకోండి:**

పోలీసులను ఇష్టానుసారంగా వాడుకుని ప్రజాస్వామ్యంకు తూట్లు పొడుస్తున్నారు. ఈరోజు ప్రతి పోలీస్ కు చెబుతున్నాను, మీ టోపీల కనిపించే ఆ మూడు సింహాలకు సెల్యూట్ కొట్టండి, కానీ తెలుగుదేశం నాయకులకు కాదు. వారు చెప్పినట్లు చేయడం మొదలు పెట్టి అన్యాయాలు చేస్తే ఎల్లకాలం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే ఉండదని ప్రతి అధికారికి తెలియచేస్తున్నాను. రేపు మా అధికారం వస్తుంది. అన్యాయం చేసిన ఈ అధికారులు, నాయకులను బట్టలు ఊడదీసి నిలబెడతామని తెలియచేస్తున్నాను. ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదు. ఇదే వంశీని అరెస్ట్ చేసేప్పుడు సీఐ అన్నడంట. నేను ఒకటిన్నర సంవత్సరాల తరువాత రిటైర్ అవుతాను అని. రిటైర్ అయినా కూడా, సప్త సముద్రాల అవతల ఉన్నా కూడా, మొత్తం అందరినీ పిలిపిస్తాం. చట్టం ముందు నిలబెడతాం. బట్టలు ఊడదీస్తాం అని జగన్‌మోహన్‌రెడ్డి హెచ్చరించారు.


# బలప్రదర్శనకు జనసేన...

-మొదటిపేజీ తరువాయి

విజయఢంకా మోగించింది. ఆ తర్వాత సీఎంగా చంద్రబాబు, డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ లు భాద్యతలు చేపట్టారు. ఈ ప్రభుత్వం ఇప్పటికే 8 నెలల పాలనా కాలాన్ని పూర్తి చేసుకుంది. అయితే ప్రభుత్వం వరకు ఓకే గానీ, కూటమిలోని పార్టీలు మాత్రం ఎవరి బలాన్ని వారు పెంచుకొనే పనిలో పడ్డారని చెప్పవచ్చు. ఇటీవల టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంను నిర్వహించగా, ఊహించని స్థాయిలో కోటికి పైగా సభ్యత్వ నమోదు సాగింది. అలాగే వైసీపీ నుండి వచ్చిన పలువురు నాయకులకు టీడీపీ వెల్ కమ్ చెప్పింది. పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వడంలో ఏమాత్రం వెనక్కు తగ్గినా ఊరుకొనే ప్రసక్తే లేదని ఇప్పటికే పలుమార్లు తమ ఎమ్మెల్యేలకు చంద్రబాబు క్లాస్ తీసుకున్నారు. మొత్తం మీద టీడీపీని మరింత బలోపేతం చేసేలా ఓ వైపు చంద్రబాబు, మరోవైపు నారా లోకేష్ తమ రాజకీయ పావులు కదుపుతున్నారు. ఇక కూటమిలో రెండో పార్టీగా రాష్ట్రంలో గుర్తింపు పొందిన పార్టీ జనసేన. ఇప్పటి వరకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రభుత్వ పాలనా పరమైన అంశాలపై దృష్టి సారించారు. అలాగే జనసేనలో నెంబర్ ? 2 గా గల నాదెండ్ల మనోహర్ కూడా మంత్రి వర్గంలో ఉండడంతో పార్టీ క్యాడర్ కు అంతగా అందుబాటులో లేరని ప్రచారం. మరో జనసేన కీలక నేత, పవన్ సోదరుడు నాగబాబు పార్టీ వ్యవహారాలను చూస్తూ వస్తున్నారు. ఇటీవల చిత్తూరు జిల్లాలో పార్టీలో చేరికల నేపథ్యంలో నాగబాబు హాజరై, పార్టీలోకి వారిని సాదరంగా స్వాగతించారు. ఈ దశలోనే మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, మరికొందరు నేతలకు జనసేన కూడా స్వాగతం పలికింది. ఓ వైపు కోటికి పైగా సభ్యత్వ నమోదు పూర్తి చేసుకొని టీడీపీ క్యాడర్ హుషారుగా ఉండగా, ప్రస్తుతం జనసేన బలాన్ని కూడా పెంచుకోవాలన్న లక్ష్యం పార్టీ అగ్ర నాయకత్వంలో కనిపిస్తోంది. ఈ సందర్భంగానే పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో మార్చి 14న పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించేందుకు పవన్ సిద్దమయ్యారు. ఎన్నికల్లో తమ పార్టీ వందశాతం స్ట్రైక్ రేట్ తో విజయాన్ని అందుకున్న తర్వాత నిర్వహిస్తున్న తొలి పార్టీ సమావేశం ఇది. ఈ భారీ బహిరంగ సభ ద్వారా పార్టీని మరింత బలోపేతం చేసుకొనేలా పవన్ ప్లాన్ చేసినట్లు టాక్ నడుస్తోంది. పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివచ్చేందుకు ఇప్పటి నుండే ఆయా జిల్లాల పార్టీ నాయకులకు తగు సూచనలు చేసినట్లు సమాచారం. ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేసి, మళ్ళీ యావత్ దేశం దృష్టి ఆకర్షించేలా చేయాలన్నది పవన్ అభిమతమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా విస్తృతం చేసి, పార్టీ క్యాడర్ కు ఇప్పటి నుండి అందుబాటులో ఉండాలని పవన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. 2029 ఎన్నికల సమయానికి రాష్ట్ర వ్యాప్తంగా జనసేనకు ప్రతి గ్రామంలో క్యాడర్ ఉండాలన్నది పవన్ అభిమతమట. మొత్తం మీద పిఠాపురం జనసేన ఆవిర్భావ సభ.. బల నిరూపణ సభ కానుందని రాజకీయ విశ్లేషకుల మధ్య తీవ్రస్థాయిలో చర్చ సాగుతోంది.

# భయపెడుతున్న జీబీఎస్

**గుంటూరు :** ప్రకాశం జిల్లా కొమరోలు మండలం అలసందలపల్లికి చెందిన కమలమ్మ అనే వృద్ధురాలు జీబీఎస్‌తో గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందింది. 13 రోజుల పాటు చికిత్స పొందిన బాధితురాలు.. పరిస్థితి విషమించడంతో కన్నుమూసింది. మరో బాధితురాలు ఐసీయూలో చికిత్స పొందుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు జీబీఎస్ లక్షణాలతో శ్రీకాకుళం జిల్లా గోదాయవలసకు చెందిన యువంత్ అనే బాలుడు.. విశాఖలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. దీంతో ముందస్తు చర్యల్లో భాగంగా ఆ గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి..అనుమానితులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అయితే జీబీఎస్ అంటు వ్యాధి కాదని..ఇన్ఫెక్షన్ల బారినపడకుండా జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుందని సూచిస్తున్నారు. అరుదుగా లక్షమందిలో ఒకరిద్దరికే వచ్చే జీబీఎస్ అనే నరాల సంబంధిత వ్యాధి కేసులు ఏపీలో ఇటీవల ఒక్కసారిగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. గుంటూరు ప్రభుత్వాసుపత్రికి ఈ నెల 11న ఒక్కరోజే ఏడు కేసులు వచ్చాయి. వారిలో ఇద్దరు వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. ఇదే వ్యాధితో కాకినాడలో ఇటీవల ఇద్దరు చేరారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రుల్లో ఈ వ్యాధితో 17 మంది చికిత్స పొందుతున్నారు. రాష్ట్రంలో ఒక్కసారిగా జీబీఎస్ కేసులు పెరగడంతో ప్రభుత్వం అప్రమత్తమయింది. జీబీఎస్ కేసులపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు..ప్రభుత్వ యంత్రాంగం అలర్ట్‌గా ఉండాలని సూచించారు.ఏపీ వ్యాప్తంగా గత ఏడాది 301 జీబీఎస్ కేసులు నమోదు కాగా.. ఈ ఏడాది ఇప్పటివరకూ 43 కేసులను గుర్తించినట్టు చెప్పారు..మంత్రి సత్యకుమార్. ప్రస్తుతం 17 మంది బాధితులు చికిత్స పొందుతున్నారని వివరించారు. 85 శాతం మందికి చికిత్స అవసరం లేకుండానే ఈ వ్యాధి తగ్గుతుందని..కేవలం 15 శాతం మందికి మాత్రమే చికిత్స అవసరమవుతుందని చెప్పారు..సత్యకుమార్. ఈ వ్యాధికి అవసరమైన చికిత్స సదుపాయాలతో పాటు వ్యాక్సిన్లు కూడా సరిపడా ఉన్నాయని..ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం ఖర్చు గురించి ఎక్కడా ఆలోచించకుండా.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు తగినన్ని ఇంజెక్షన్లను అందుబాటులో ఉంచుతోందని స్పష్టం చేశారు. కరోనాలో జీబీఎస్ అంటు వ్యాధి కాదని.. జెనెటికల్ కూడా కాదని స్పష్టం చేశారు..ఏపీ హెల్త్ సెక్రటరీ కృష్ణబాబు. వ్యాధికి కచ్చితమైన కారకాలపై ఎలాంటి నిర్ధారణ లేదని..ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా జీబీఎస్ ఉందన్నారు. లక్షల్లో ఒకరికి మాత్రమే జీబీఎస్ వ్యాధి సోకే అవకాశం ఉంటుందని..వచ్చిన వారిలో కూడా 5 నుంచి 7 శాతం మాత్రమే మరణాలు సంభవిస్తున్నాయని చెప్పారు. ఒక్కసారిగా కాళ్లు చచ్చుబడినట్టు అనిపిస్తే..వెంటనే వైద్యులను సంప్రదించాలి..వ్యాధిని ముందుగా గుర్తిస్తే చికిత్స సులభమవుతుందని వివరించారు.గులియన్ బారే సింద్రోమ్ అంటువ్యాధి కాకపోయినా.. అప్రమత్తంగా ఉండాల్సిదే. అయితే గతంలో పెద్దవారిలో మాత్రమే కనిపించే ఈ వ్యాధి.. ఇప్పుడు పిల్లలు, శిశువులకూ సోకడం ఆందోళన కలిగిస్తోంది. నూటికి 95 శాతం మంది వ్యాధిగ్రస్తుల్లో ఈ వ్యాధి ప్రాణాంతకం కాకపోయినా..సకాలంలో చికిత్స అందించకపోతే ప్రమాదం. ఇది ఒకరకంగా పక్షవాతం లాంటిదే. చాలావరకు ఇతరత్రా ఇన్‌ఫెక్షన్లు వచ్చినవారికే మొదలవుతుంది. వ్యాధి తీవ్రమైతే కండరాలు చచ్చుబడతాయి. వ్యాధి లక్షణాల్ని సకాలంలో గుర్తించి చికిత్స అందిస్తే నయం చేయవచ్చు. వేళ్లు, మడమలు, మణికట్టు వంటి చోట్ల సూదులతో పొడుస్తున్నట్లు అనిపించడం.. కాళ్లలో మొదలైన బలహీనత పైకి విస్తరించడం, కాళ్ల నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. వ్యాధి తీవ్రమైతే శ్వాస తీసుకోవడంలోనూ ఇబ్బంది అవుతుంది. వారికి వెంటిలేటర్‌పై చికిత్స అందించాల్సి ఉంటుంది. నర్వ్ కండక్షన్, ఎలక్ట్రోమయోగ్రఫీ, సీఎన్ఎఫ్, ఎంఆర్ఐ వంటి పరీక్షలతో.. వ్యాధిని నిర్ధారిస్తారు. వ్యాధి సోకిన తొలి దశలోనే ఆస్పత్రిలో చేరితే.. 4 వారాల్లో కోలుకునే ఛాన్స్ ఉంటుంది. వ్యాధి ముదిరితే..కోలుకోవడానికి దాదాపు 6 నెలలు పట్టొచ్చు. అత్యధిక శాతం మందిలో ఇన్‌ఫెక్షన్ మొదలైన ఒకట్రెండు వారాల తర్వాతే ఇది బయటపడుతుంది. ఇతర ఇన్‌ఫెక్షన్లు వచ్చినా, కలుషితమైన నీరు, ఆహారం తీసుకున్నా ఈ వ్యాధి సోకే అవకాశాలున్నాయి. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం..కాచి, వడబోసిన నీళ్లను తాగడం..ఉడికించిన ఆహారాన్ని తీసుకోవడం వంటి చర్యలతో వ్యాధి బారిన పడకుండా ఉండవచ్చు.




## ఏపీలోని యూనివర్శిటీలకు వీసీల నియామకం

-మొదటిపేజీ తరువాయి

వీసీల వివరాలు ఇలా..

హెచ్.సుదర్శనరావు (అనంతపురం జేఎన్‌టీయూ), వెంకట బసవరావు ( రాయలసీమ వర్సిటీ), ఉమా (పద్మావతి మహిళా యూనివర్సిటీ), కె.రాంజీ (కృష్ణా యూనివర్శిటీ, మచిలీపట్నం), ప్రసన్న శ్రీ ( ఆదికవి నన్నయ యూనివర్సిటీ), అల్లం శ్రీనివాసరావు ( విక్రమ సింహపురి యూనివర్సిటీ).

## అద్భుతంగా కుంభమేళా

-మొదటిపేజీ తరువాయి

ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ఏ ప్రభుత్వానికైనా అత్యంత క్లిష్టమైన సవాల్ గా నిలుస్తుంది. దుర్ఘటనలు, దురదృష్టకర ఘటనలు జరగాలని ఎవరూ కోరుకోరు కదా. నాకు తెలిసినంతవరకు యోగి ప్రభుత్వం కుంభమేళాను అద్భుతంగా నిర్వహిస్తోంది. కొన్ని సంఘటనలు జరగడం దురదృష్టకరం. ఇలాంటి వ్యాఖ్యలు చేయొద్దని ఎంతో రాజకీయ అనుభవం ఉన్న నేతలకు చెబుతున్నాను. ఇలాంటి వ్యాఖ్యలు సరికాదని నా అభిప్రాయం" అంటూ మమతా బెనర్జీ వ్యాఖ్యలను పవన్ తప్పుబట్టారు.

**కుంభమేళా పవిత్ర సంగమంలో పుణ్య స్నానాలు చేసిన పవన్ కళ్యాణ్ దంపతులు**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రయాగ రాజ్ త్రివేణి సంగమంలో మహకుంభ మేళా సందర్భంగా కుటుంబ సమేతంగా పుణ్యస్నానాలు చేశారు. మంగళవారం ఉదయం హైదరాబాదు నుంచి నేరుగా ఆయన సతీసమేతంగా ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ వద్ద త్రివేణి సంగమం చేరుకున్నారు. పవన్ సతీమణి అన్నా లెజినోవా, కుమారుడు అకిరానందన్ తదితరులు అక్కడ పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం మహా కుంభమేళాలో... పితృదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే మహాకుంభమేళాకు రావడం తన అదృష్టమని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క హిందువు తప్పనిసరిగా పుణ్యస్నానం చేసి తరించాలని ఆయన సూచించారు. పవన్ కళ్యాణ్ వెంట ఆయన సతీమణి, కుమారుడు అకీరానంద్ తో పాటు మిత్రులు, ప్రముఖ సినీ దర్శకులు తివిక్రమ్ శ్రీనివాస్ కూడా ఉన్నారు.

# ఆక్వాతో అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

అమరావతి

రాష్ట్ర ఆర్థిక పరిపుష్టికి ఆక్వా రంగం గ్రోత్ ఇంజన్‌గా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. టెక్నాలజీని వాడితే ఆక్వా రంగంలో మరిన్ని అద్భుత ఫలితాలు సాధించవచ్చున్నారు. ఖర్చులు తగ్గించేందుకు, నాణ్యత పెంచేందుకు కృత్రిమ మేధ (ఏఐ)ను ఆక్వా రంగంలోనూ విరివిగా వాడాలన్నారు. రొయ్యలకు ఏ జబ్బులు వచ్చే అవకాశం ఉందో ఏఐతో ముందే విశ్లేషించి తెలుసుకోవచ్చని, సరైన మందులతో ముందుగానే చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. సాంకేతికను జోడించి, నూతన పద్ధతులు అవలంబిస్తే.. ఆక్వా రంగంలో 30% వృద్ధి రేటు సుసాధ్యం చేయవచ్చని చెప్పారు. విజయవాడలోని ఓ హోటల్‌లో గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జీఎఫఎసటీ), ఏపీ మత్స్యశాఖ సంయుక్తంగా మూడు రోజుల పాటు నిర్వహించిన 'ఆక్వాకల్చర్ ఇన్నోవేషన్ టెక్-2.0' సదస్సుకు చివరిరోజైన మంగళవారం సీఎం చంద్రబాబు హాజరై ప్రసంగించారు. "రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 4 లక్షల ఎకరాల ఆక్వా సాగు 2029-30 నాటికి 10 లక్షల ఎకరాలకు పెరగాలి. అయితే కాలుష్య రహితంగా ఆక్వా సాగవ్వాలి. ప్రకృతి సేద్యం ద్వారా ఏపీ ఆక్వా ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఏర్పడుతుంది. ఈ విధానాన్ని అమలు చేయాలి. ఆక్వా దాణా విషయంలో తగు మార్పులు చేయాలి. ప్రతి ఆక్వా రైతూ సాగు వివరాలు రిజిస్టర్ చేయించుకోవాలి. ఇష్టానుసారం చేస్తానంటే మాత్రం ప్రభుత్వం నిబంధనల ప్రకారం వ్యవహరిస్తుంది. ఆక్వాకు ప్రాధాన్యమే మా ప్రభుత్వ అభిమతం. నిబంధనల అమలుకు కూడా అంతే ప్రాధాన్యత ఇస్తాం. కాలుష్య నియంత్రణ విషయంలో కఠినంగా ఉంటాం. రాష్ట్ర స్థూల విలువ జోడింపు(జీవీఏ)లో 8.8% ఆక్వా వాటాగా ఉంది. ఉత్పత్తి తక్కువున్నా వియత్నాం వాళ్లు విలువ జోడింపులో ముందున్నారు. వియత్నాం 3.9 మిలియన్ టన్నులు ఎగుమతులతో 13 బిలియన్ డాలర్లు ఆర్జిస్తుండగా, మనం 5 మిలియన్ టన్నుల ఎగుమతి చేస్తూ 3 మిలియన్ డాలర్లు మాత్రమే ఆర్జిస్తున్నాం. మనం కూడా ఆ దిశగా ప్రయాణం చేయడానికి ఈ సదస్సులు ఉపయోగపడతాయి. పంటల ఉత్పత్తితో పాటు ప్రాసెసింగ్ ఉంటేనే వ్యవసాయ ఆధార పరిశ్రమకు భవిష్యత్ ఉంటుంది. ఈ ప్రయత్నాలకు ప్రభుత్వం అన్ని రకాలా ప్రోత్సాహం అందిస్తుంది. మన ఉత్పత్తులను ప్రాసెస్ చేయడం ద్వారా మంచి ధరలు పొందవచ్చు. ప్రపంచ ఆహార అలవాట్లు మారుతున్నాయి. దానికి అనుగుణంగా రైతులు కూడా సాగులో మార్పులు చేయాలి. ఆహార పదార్థాల సర్టిఫికేషన్, ట్రేసబులిటీ అనేది రానున్న రోజుల్లో ప్రాధాన్య అంశంగా మారిపోతుంది. రానున్న రోజుల్లో దక్కే అవకాశాలను గుర్తించి, అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయి" సీఎం చెప్పారు.

# టీడీపీ టార్గెట్‌లో మరో ఇద్దరు వైసీపీ నేతలు

**విజయవాడ :** కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన ఎనిమిది నెలల తర్వాత వైసీపీ కీలక నేతల అరెస్ట్ లు ప్రారంభమయ్యాయి. బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ ను ఒక మర్డర్ కేసులో జైలుకు పంపారు. అదే సమయంలో మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సయితం నెల్లూరు జైలు లో కొద్ది రోజులు ఉండి తర్వాత బెయిల్ పై బయటకు వచ్చారు. తాజాగా వల్లభనేని వంశీ అరెస్ట్ కావడంతో తర్వాత గుడివాడ మాజీ ఎమ్మెల్యే కొడాలి నానిని అరెస్ట్ చేస్తారన్న ప్రచారం జోరుగా జరుగుతుంది. కొడాలి నాని ఇప్పటికే అజ్ఞాతంలోకి వెళ్లిపోయారని అంటున్నారు. తాజాగా మరో మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ పేరు కూడా అదే స్థాయిలో వినపడుతుండటం విశేషం.వెల్లంపల్లి శ్రీనివాస్ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు చేసి కూటమి ప్రభుత్వం ఆగ్రహానికి గురయ్యారు. దీంతో పాటు ఆయనపై అనేక కేసులు నమోదు కావడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిసింది. మంత్రిగా ఉన్న సమయంలోనూ, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు దుర్గగుడి లో జరిగిన అవినీతిపై అనేక ఆరోపణలున్నాయి. దీనికి సంబంధించిన ఫిర్యాదుల కోసం వెయిట్ చేస్తున్నారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే వెల్లంపల్లి శ్రీనివాస్ పై కేసు నమోదు చేసే అవకాశముంది. దీనికి సంబంధించిన ఆధారాలను సేకరించడంలో ఒక బృందం బిజీగా ఉందని చెబుతున్నారు. వెల్లంపల్లి శ్రీనివాస్ పై వచ్చిన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను సిద్ధం చేస్తున్నారు.వెల్లంపల్లి శ్రీనివాస్ అనేక పార్టీలు మారారు. తొలుత ప్రజారాజ్యం పార్టీలో చేరి 2009 లో ఆయన విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి గెలిచారు. అనంతరం కాంగ్రెస్ లో ప్రజారాజ్యం విలీనం చేయడంతో వెల్లంపల్లి శ్రీనివాస్ కాంగ్రెస్ లో చేరిపోయారు. తర్వాత బీజేపీలో చేరారు. అనంతరం వైసీపీలో చేరి 2019 ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచారు. తర్వాత జగన్ కేబినెట్ లో దేవాదాయ శాఖ మంత్రిగా పనిచేశారు. ఆర్యవైశ్య సామాజికవర్గానికి చెందిన వెల్లంపల్లి శ్రీనివాస్ అధికారంలోకి రాగానే పవన్ కళ్యాణ్ ను టార్గెట్ చేశారు. పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగతంగా విమర్శలకు దిగడంతో జనసైనికుల ఆగ్రహానికి గురయ్యారు. జగన్ ప్రాపకం సంపాదించడం కోసమే వెల్లంపల్లి శ్రీనివాస్ ఈ రకమైన వ్యాఖ్యలు చేశారన్న టాక్ ఉంది.గన్నవరం తర్వాత గుడివాడ.. ఆ తర్వాత విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ను ప్రభుత్వం టార్గెట్ చేస్తుందన్న ప్రచారం ఉంది. దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో మంత్రి హోదాలో కనకదుర్గ దేవాలయంలో పాల్పడిన అవకతవకలు ఆయనకు ఉచ్చు బిగియనున్నాయి. టిక్కెట్ల విషయంలోనూ, చీరల అమ్మకాల్లోనూ అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో వెల్లంపల్లి శ్రీనివాస్ పై వరసగా కేసులు నమోదయ్యే అవకాశాలున్నాయని బెజవాడలో పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. దీనిని ప్రచారంగా మాత్రమే కొట్టిపారేయాల్సిన అవసరం లేదని, త్వరలోనే మరికొందరు నేతలు జైలు పాలు కాక తప్పదన్న టీడీపీ నేతల హెచ్చరికలు ఇందుకు అద్దం పడుతున్నాయి.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# 'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించండి







## మండల మొదటి స్థానంలో నిలిచిన వారికి రూ.5వేలు బహుమతి

### -డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు

స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి:

విద్యార్థులు శ్రద్ధతో చదివి 'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలని... మండల మొదటి స్థానంలో నిలిచిన వారికి రూ.5వేలు బహుమతి అందచేస్తానని ప్రముఖ సంఘ సేవకులు, శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యల్లంపాటి కోటేశ్వరబాబు చెప్పారు. వచ్చే నెలలో 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానుండటంతో... మంగళవారం ఆయన శ్రీకాళహస్తి మండల పరిధిలోని అక్కుర్తిలో 28మంది, ముచ్చివోలులో 41మంది, వెలంపాడులో 25మంది... మొత్తం 94మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా యల్లంపాటి కోటేశ్వరబాబు మాట్లాడుతూ... తాను నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ... విద్యార్థులకు తనవంతు సహకారం అందివ్వాలనే ఆశయంతో ప్రతి యేటా విద్య, పరీక్ష సామాగ్రి అందచేస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహించాలనే ఆశయంలో తాను ప్రతి యేటా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడు తున్నట్లు కోటేశ్వరబాబు చెప్పారు. విద్యతో పేదరికం జయించ వచ్చన్నారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో తమ పిల్లలను పాఠశాలకు పంపుతారన్నారు. వారి ఆశలకు అనుగుణంగా విద్యార్థులు చదువుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్య లభిస్తుందని... ఈ పాఠశాలల్లో చదువుకున్న ఎంతో మంది నేడు ఎన్నో ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. విద్యార్థి దశలో 10వ తరగతి చాలా కీలకమైందన్నారు. ఈ తరగతిలోనే విద్యార్థులు తమ భవిష్యత్తులకు బాటలు వేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే 10వ తరగతి విద్యార్థులు బాగా చదివి ఉత్తమ మార్కులు సాధించాలన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివితే తాము అనుకున్న లక్ష్యం చేరుకోవచ్చున్నారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించి... పాఠశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని యల్లంపాటి కోటేశ్వరబాబు కోరుకున్నారు. బాగా చదివే విద్యార్థులకు భవిష్యత్తులో తనవంతు సహకారం అందిస్తానని కోటేశ్వరబాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అక్కుర్తి, ముచ్చివోలు, వెలంపాడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, రమేష్ బాబు, రేణుక, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# హైకోర్టు ఉత్తరవులకు దిక్కెవరు...

## స్వర్ణముఖిలో యదేచ్ఛగా ఇసుక తవ్వకాలు.

పెళ్లకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 18.



ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి పేదవాళ్ల ఇల్లు కట్టు కొనుటకు,వాగులు వంకలు నుండి 10 కిలోమీటర్ల లోపు ఇసుక తరలించుకో వచ్చు అని ఇసుక ఫ్రీ పాలసీ విధానాన్ని ప్రవేశపెట్టారు.ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పాలసీ విధానాన్ని తుంగలో తొక్కి తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలో ఇసుక మాఫియా స్వర్ణముఖి నది నుండి రాత్రి పగలు తేడా లేకుండా నిబంధనలకు విరుద్ధంగా స్వర్ణముఖి నది ఇసుక సంపదను ఇసుక సురులు దోచేస్తున్నారు,ఒక్కొక ట్రాక్టర్ కి 10,000 వేల రూపాయలు నెల మామూలు పోలీస్ స్టేషన్ జీడీలు ద్వారా రెవెన్యూ సిబ్బంది ద్వారా వసూలు చేయిస్తున్నారని మండలంలో పెద్ద ప్రసారమే జరుగుతుంది,మామూలు మత్తులో ఉన్న మండల అధికారులు అండదండలతో స్థానిక నాయకులు చేల రేగి పోతున్నారు,అని మండల ప్రజలు ఆ నోట ఈ నోట పెద్ద ప్రసారమే జరుగుతుంది,కలవకూరు,పుల్లూరు,పెన్నేపల్లి చావాలి,స్వర్ణముఖి నది నుండి అక్రమ ఇసుక బయట గ్రామాలకు తరలించి వ్యాపారం దందా జోరుగా జరుగుతుంది,కొన్నిచోట్ల స్థానిక అవసరాలకు నిబంధనకు లోబడి మాత్రమే ఇసుకను తరలిస్తున్నారు,పెన్నేపల్లి, తాళ్వయిపాడు స్వర్ణముఖి నది నుండి నాయుడుపేట ఎడ్జి వరకు ఈ సమీపంలో ఇసుక తరలించుటకు అనుమతులు లేవని ఇసుక తరలించ రాదని గతంలో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు,హైకోర్టు ఉత్తర్వులను లెక్కచేయకుండా రెవిన్యూ, పోలీస్,మైనింగ్ అధికారుల అండదండలతో అక్రమ ఇసుక వ్యాపారస్తులు ఇసుకను విచ్చలవిడిగా తరలించి లక్షల రూ పాయిలు సొమ్ము చేసుకుం టున్నారు,అక్రమ ఇసుక మాఫియాను అరికట్టవలసిన అధికారులు చోద్యం చూస్తు ఒకరిపై ఒకరు చెప్పుకొని మాఫియాకు మద్దతుగ విధులు నిర్వహిస్తున్నారు,ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటున్న ఉద్యోగస్తులు ప్రజల కోసం కాకుండా స్వయ ప్రయోజనాలకు ఇసుక సూర్లకు మాత్రమే పనిచేయడం విరుద్ధమని మండల ప్రజలు వాపోతున్నారు,సంబంధిత తిరుపతి జిల్లా కలెక్టర్,ఎస్పీ,జిల్లా మైనింగ్ అధికారులు స్పందించి,ఇసుక తరలిస్తున్న ప్రదేశాలను గుర్తించి,మండల అధికారులపై,అక్రమ ఇసుక వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు,

# లక్ష్మీ నర్సింగ్ హెూమ్ ను తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారులు



స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 18

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళిధర్ మరియు ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్,ఆధ్వర్యంలో మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని లక్ష్మీ నర్సింగ్ హెూమ్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ నర్సింగ్ హెూమ్ లో వైద్యుడు డాక్టర్ ఇంద్రసేనారెడ్డి, వారు అంధించే సేవలకు సంబంధించి తీసుకునే రుసుముల పట్టికను అందరికీ తెలిసే విదముగా తెలుగులో రుసుముల వివరాలు తెలియపరచాలని జిల్లా వైద్యాధికారి అన్నారు. అదేవిధంగా ప్రతి ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లు, యాజమాన్యాలు విధిగా దరల పట్టికను ప్రదర్శించాలని, సిబ్బంది కి సంభందిచిన ధ్రువీకరణ పత్రాలను విధిగా తనిఖీ అధికారులకు చూపించాలని, నర్సింగ్ హెూమ్ లో పనిచేసే సిబ్బంది హాజరు పట్టికలో హెూదాను రాయాలని మరియు వారి యొక్క క్వాలిఫైడ్ సర్టిఫికెట్స్ ను ఆసుపత్రి సిబ్బంది వివరాలను మారినట్లయితే, జిల్లా కార్యాలయానికి క్వాలిఫైడ్ జిరాక్స్ కాపీలను పంపించాలని, ఆసుపత్రి రికార్డు ల నిర్వహణ తనిఖీ చేయడం జరిగింది. జనన ధ్రువీకరణ పత్రాలు పుట్టిన వెంటనే ఇవ్వాలని, హాస్పిటలకు వచ్చే రోగులకు మర్యాదగా మాట్లాడాలని,స్కానింగ్ సెంటర్లలలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్టు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని పేర్కొంటూ అన్ని స్కానింగ్ సెంటర్లలో , స్కానింగ్ చేసే గదిలో మరియు ఫామ్ -ఎఫ్ ఏ రోజువి ఆ రోజే ఆన్లైన్ చేయాలని, ఆన్లైన్ చేసిన అన్ని ఫారం-ఎఫ్ లు అన్నీ ప్రతినెల 5వ తారీఖు లోపు జిల్లా వైద్యఆరోగ్య శాఖా కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. ఈ తనికీలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ విజయ్ కుమార్, ఆరోగ్య విద్యా బోధకులు కె,వి. రాజు సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి తడిచి పాతపడి చిరిగి పోయిన పుస్తకాలు అందజేస్తున్న హుజూర్ నగర్ పోస్టాఫీస్




స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి / 18

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పోస్టాఫీసులో కొత్త డూప్లికెట్ పాస్ బుక్ కొరకు వెళితే పేజీలన్నీ వర్షానికి తడిచి చిరిగి పోయినవి పాతవి పాస్ బుక్స్ కస్టమర్లకు అంటకడుతున్న పోస్ట్ మాస్టర్.పోస్టాఫీసులో డూప్లికెట్ సేవింగ్స్ పాస్ బుక్ కావాలంటే రూ.50 చార్జీ వసూల్ చేసి మరీ వర్షానికి తడిచి పేజీలన్ని పాతపడి చిరిగి పోయిన పుస్తకాలు అందజేస్తున్నారు.

రూ.50 రుసుము వసూల్ చేసి కొత్త పాస్ బుక్ ఇవ్వాల్సి ఉండగా ఇలా వర్షానికి తడిచి చినిగిన పుస్తకాలు కస్టమర్లకు అంటగడుతున్న సంఘటన హుజూర్ నగర్ పోస్టాఫీసులో జరుగుతుంది.ప్రభుత్వం జారీ చేసిన కొత్త పాస్ పుస్తకాలను సరిగా జాగ్రత్త పరచలేక నిర్లక్ష్య నిర్వహణతో వాటిని వర్షంలో తడిపి బాధ్యతారహితంగా కొత్త డూప్లికెట్ పాస్బుక్ బదులు వర్షానికి తడిసి చిరిగిపోయిన పాస్ బుక్స్ సరఫరా చేయడం సరైన పద్ధతి కాదని దీనిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బంగారుపాళ్యం మండల స్పెషల్ ఆఫీసర్ గా జిల్లా వైద్యాధికారి సుధారాణి



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 18

చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు, ప్రతి మండలానికి ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించడం జరిగిందనిఅందులో భాగంగా బంగారుపాళ్యం మండలానికి జిల్లా వైద్యాధికారిగా ఉన్న తనను బంగారుపాళ్యం మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన వాటిపై ఆరా తీసి వాటి బాగోగుల పట్ల నివేదిక కలెక్టర్ కు ఇవ్వనున్నట్లు ఆమె పేర్కొన్నారు.మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో,బంగారుపాళ్యం ఎంపీపీ స్కూల్, దళితవాడ నందు అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ పిల్లలకు మధ్యాహ్న భోజన సౌకర్యం ఎలా కల్పిస్తున్నారని పిల్లలకు పెట్టే భోజనంలో, మెనూ ప్రకారం అందించాలని తేడా కనిపిస్తే వెంటనే స్కూల్ సిబ్బంది, వంట వారిపై తగు చర్యలు తీసుకోనున్నట్లు ఆమె తెలిపారు. రోల్,శానిటేషన్, డ్రింకింగ్ వాటర్, స్కూల్ పరిశుభ్రత, ఫుడ్ క్వాలిటీ, చిక్కీస్ ఎక్స్పైరీ కాకుండా చూసుకోవడం, పిల్లల ఫీడ్బ్యాక్ పై ఆరా తీశారు.తదుపరి బంగారుపాళ్యం ప్రభుత్వ బీసీ వెల్ఫేర్ బాలికల హాస్టల్ ను మధ్యాహ్నం రెండు గంటలకు తనిఖీ చేసి ఆవరణలో మొక్కలు పెంచాలని, చెట్లను నాటాలని హాస్టల్ వార్డెన్ కే.పల్లవి కి సూచించారు. పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా( లేదా )అని వార్డెన్ పల్లవిని అడిగి తెలుసుకున్నారు. మంచి భోజనం అందిస్తున్నట్టు విద్యార్థినిలు 54 మంది ఉన్నట్లు వార్డెన్ పల్లవి తెలియజేశారు. హాస్టల్ శిథిలావస్థలో ఉన్నట్లు, వెంటనే కొత్త భవనాన్ని నిర్మించాలని, జిల్లా వైద్యాధికారి సుధారాణికి తెలిపారు.ఈరోజు నుండి మండలంలో మరిన్ని కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు డిఎంహెచ్ఓ సుధారాణి తెలిపారు.కార్యక్రమంలో తుంబకుప్పం పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ లోహిత్ చెంగల్ రాయన్, ఎం పి హెచ్ ఈ ఓ రమేష్, ఎమ్మెల్ హెచ్ పి పునీత్, సూపర్వైజర్ హరికృష్ణ, ఆముద,హెల్త్ అసిస్టెంట్ ఎన్.శరత్ కుమార్, ఏఎన్ఎం గౌతమి, ఆశయ కృష్ణవేణి శాంతి మీనా, హాస్టల్ వార్డెన్ పల్లవి, అంగనవాడి హెల్పర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్స్ జ్ఞాన జ్యోతి కార్యక్రమం

స్వర్ణసాగరం బైరెడ్డిపల్లి ఫ్రిబ్రవరి 18:-





చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం లో జెడ్పి హై స్కూలు ఆవరణలో అంగ న్వాడీ టీచర్స్ కు జ్ఞాన జ్యోతి ప్రోగ్రాం మూడు రోజులు కంటిన్యూగా స్టేట్ కె ఆర్ పి శశి కుమార్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ మూడు రోజులు కంటి న్యూగా జరుపుకోవడం తో బైరెడ్డిపల్లి మండల ఎంఈఓ సుబ్రహ్మణ్యం కె.ఆర్ పి లు మోహన్ రాజేష్ రాజశేఖర్ జిల్లా ఆర్పిలు రమాదేవి సుజాత ట్రైనింగ్ లో పాల్గొంటూ ప్రభుత్వం ఆదేశాల మేరకు భవిష్యత్తులో ఒకటి రెండు తరగతులు విద్యాశాఖ టీచర్స్ అంగ న్వాడీ టీచర్స్ అందరూ ఒకే తాటిపైన నడవాలని ప్రభుత్వం ఆదేశించే ప్రభుత్వం ఖర్చుతో టీచర్స్ కు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతున్నది అదే తరుణంలో మూడు రోజులు ఆప్ సెంటు కాకుండా అంగన్వాడీ టీచర్స్ మొత్తం జిల్లా పూర్తిగా అటెండ్ కావాలని కానీ ఎడల ప్రభుత్వం పెట్టిన కండిషన్లకు బాధ్యులవుతారని స్టేట్ కెఆర్పి శశి కుమార్ తెలియజేయడము జరిగినది.

# తిరుపతి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన సత్యవేడు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాదు

స్వర్ణసాగరం కె.వి.బి పురం:

కేవీబీపురం మండలం కలతూరు పంచాయతీ భూ సమస్యను పరిష్కరించవలసిందిగా తిరుపతి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందించి రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల గురించి గత 15 సంవత్సరాల నుంచి వ్యవసాయం చేసుకుంటూ దాని మీద ఆధారపడుతూ కలత్తూరు రైతులు జీవనం సాగిస్తున్నారు కలెక్టర్ గారి అనుమతితో ఈ సీజన్లో పంట సాగు జరిగింది ఈ సీజన్లో పండించిన పంట వలన రైతుల నష్టపోవడంతో కొంతమంది రైతులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు ఆర్థికంగా జీవన ఉపాధి కోల్పోయి అప్పుల బాధతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు కావున మాకు పంట సాగుకు అనుమతించి అర్హులైన వారికి పట్టాలు ఇప్పించవలసినదిగా కలెక్టర్ గారిని సత్యవేడు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాదు కోరడం జరిగింది అందుకు కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించడం జరిగింది రైతులు అందరూ కృతజ్ఞతలు తెలపడం జరిగింది

## స్టేమీగుండెకు భరోసా గురించి అవగాహన



పూతలపట్టు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 18

మంగళవారం ఉదయం పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో స్టమీ గుండెకు భరోసా గురించి ప్రజలకు అవగాహన డాక్టర్ ప్రియాంక, ఎంబిబిఎస్, డాక్టర్. ప్రవీణ, ఎంబిబిఎస్., మెడికల్ ఆఫీసర్స్ మరియు డాక్టర్. కుమార రాజ, డాక్టరు. వేంకటేశ్వర రావు, వైద్యాధికారులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, పి. కొత్తకోట వారు సంయుక్తంగా కలిసి అవగాహన కల్పించారు . తదుపరి పోస్టర్లను, ఫాంప్లేట్లను ప్రజలకు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మూర్తి కమ్యూనిటీ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్, నూర్జహాన్, హెల్త్ సూపర్ వైజర్, ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు. గుండె జబ్బులున్న వారు తీవ్ర మైన గుండె జబ్బులు వచ్చినప్పుడు దగ్గరలోని ప్రభుత్వ హాస్పిటల్ కి పిలుచు కుని రాగలగితే వెంటనే ఇసిజి చేసి హార్ట్ ఎటాక్ వచ్చే సూచనలు కనిపించిన వెంటనే ప్లేస్ ఇంజెక్షన్ ను వెంటనే ఇస్తారు. ఈ ఇంజెక్షన్ ఖరీదు రూ. 45,000/- దీన్ని ఉచితంగా వేస్తారు. ఈ ఇంజెక్షన్ కుప్పం, పలమనేరు,నగరి, పుంగనూరు, మరియు సామాజిక ఆరోగ్య కేంద్రం లు సదుమ్, వి. కోట, పి. కొత్త కోట, బంగారు పాళ్యం, కార్వేటి నగరం, పెనుమూరు లలో ఈ ఇంజెక్షన్లు ఉచితంగా వేస్తారు.

## భారత్ పెట్రోలియం పైప్ లైన్ సమస్యపై జిల్లా కలెక్టర్ కు సిఐటియు వ్యాకా సా సిపిఎం విజ్ఞప్తి



నెల్లూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 18

మండలం లోని పేదూరు గ్రామంలో బి పి సి ఎల్ ఆయిల్ కంపెనీ వారు కరుకు మీద పొట్ట మీద ఉన్న వరి పంటను ధ్వంసం చేసి పైపులైను వేసే ప్రక్రియ కొంతకాలం ఆపాలని పైర్లు కోత దశకు వచ్చే క్రమంలో ఇలాంటి చర్యలు రైతులకి బాధాకరమని దేశానికి అన్నం పెట్టే రైతు బాధపడితే దేశానికి మంచిది కాదని ఈ పైపులైను పనులను మార్చి నెల ఆఖరికి రోజులు వాయిదా వేస్తే రైతులు అందరూ కోతలు కోసు కొని గట్టును చేరుతారని అంతవరకు వాయిదా వేయవలసిందిగా కోరుచూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ముంగల పుల్లయ్య గారు అధ్యక్షులు వెంకమ రాజు గారు ,రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్సులు శ్రీ రాములు మూలి వెంగయ్యమరియు , కౌలు రైతు సంఘం టి పి గూడూరు మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య సీఐటీయూ మండల కార్యదర్శి మారుబోయిన రాజా, పెదూరు పెంచల రెడ్డి.వంశీ కృష్ణ రైతుల ఆధ్వర్యంలో కలెక్టర్ గారిని కలిసి వినతి పత్రం సమర్పించారు

## గాంధీ ఆశ్రమంలో మామిడి తోట బహిరంగ వేలం పై అధికారుల సమావేశం




ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 18

నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లోని పల్లిపాడు గాంధీ సత్యాగ్రహ ఆశ్రమంలో ఉన్నటువంటి మామిడి తోటను బహిరంగ వేలం వేయుటకు తదితర అంశాల గురించి చర్చించుటకు మంగళవారం అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఆశ్రమ కో కన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి,ఇందుకూరుపేట తహసిల్దార్ టి.వి.ఎన్.ఎం.కృష్ణ ప్రసాద్, ఇందుకూరుపేట సబ్ రిజిస్టర్ భానుమతి,హార్టికల్చర్ ఆఫీసర్ కె.రెడ్డి ప్రసన్న, మహాత్మా గాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రము మరియు నూలుమాన సమర్పించారు, అనంతరం ఆశ్రమ స్థలదాత పోనక.కనకమ్మ విగ్రహానికి అసిస్టెంట్ రిజిస్టర్ ఆదినారాయణ, ఆశ్రమ కమిటీ మెంబర్ గణేశం.దయాకర్ రెడ్డి, జీవి రామిరెడ్డి, గణేశం.సుమంత్ రెడ్డి ఆశ్రమ స్థల దాత పొనక. కనకమ్మ విగ్రహానికి పట్టు వస్త్రము మరియు నూలుమాల సమర్పించు. అనంతరం మామిడి తోటను బహిరంగ వేలం వేయుటకు తదుపరి చేయవలసిన చర్యల గురించి, కార్యక్రమాల గురించి చర్చించుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్, మండలాధికారులు మరియు గ్రామంలో ఉన్న అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన నాయకులను కాంగ్రెస్ పార్టీ టార్గెట్ చేస్తే సహించలేదు

**బీఎస్పీ చీఫ్ మాయావతి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్ ను 24 గంటల్లో అరెస్ట్ చేయాలి.**

**లేనియెడల దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తాం.**

**బీఎస్పీ జిల్లా ఇంచార్జి యల్.విజయ్ కాంత్**

స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 18

కాంగ్రెస్ పార్టీ బహుజన నాయకులను టార్గెట్ చేసిందని బహుజన్ సమాజ్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి యల్. విజయ్ కాంత్, అన్నారు. మంగళవారం డోర్నకల్ మండల కేంద్రంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి, దహన్ కుమారి మాయావతి ని చంపేయాలంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉదిత్ రాజ్ ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, మహనీయుల ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తూ ఈ సమాజంలో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం మరియు సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన



మహా నాయకురాలి పై ఇలా విషం కక్కడం క్షమించరాని నేరం అని అన్నారు.నాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అడుగడుగున అవమానపరిచిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని ఆరోపణలు చేశారు. నేడు బహుజన సమాజాన్ని రాజ్యాధికారం దిశగా చైతన్యవంతం చేస్తున్న బహుజన్ సమాజ్ పార్టీ చీఫ్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నప్పటికీ కాంగ్రెస్ నాయకులు మౌనంగా ఉండటంలో అర్థమేమిటని ప్రశ్నించారు. జై భీమ్!జై మండల్! అనుకుంటూన్న కాంగ్రెస్...ఆ నినాదాల వెనుక దళితులపై కుట్ర చేస్తుందని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీకి దళితులపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు.దళితులపై కపట ప్రేమ ప్రదర్శిస్తుందని,బహుజన్ సమాజ్ పార్టీ చీఫ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో కాంగ్రెస్ పార్టీ నిజ స్వరూపం బయట పడిందన్నారు.ఇప్పటికైన కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న దళిత నాయకులు,దళిత సమాజం కాంగ్రెస్ యొక్క నిజ చరిత్రను తెలుసుకోని బయటకు రావాలని అన్నారు.పైకి జై భీమ్ అంటు దళితులను అంతం చేసే తేనే పూసిన కత్తిలా ఉంటుందన్నారు.బెహెన్ జీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకుడు ఉదిత్ రాజును తక్షణ అరెస్టు చేసి జైలుకు పంపాలని లేనియెడల దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా నాయకులు ఐతం ఉపేందర్, డోర్నకల్ మండల నాయకులు కొంద్రు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ కోడాడ నియోజకవర్గాలలో లింకు రోడ్లు ఏర్పాటు చేయాలి

**మంత్రులకు ఎమ్మెల్యేకు ఆర్ అండ్ బీ డీ ఈ కి ఫిర్యాదు**

**దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి**

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి / 18

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ కోదాడ నియోజకవర్గాల్లో లింకురోడ్లు ఏర్పాటు చేయించవలసిందిగా దొంతిరెడ్డి వెంకట రెడ్డి మంగళవారం రోడ్డు భవనాల శాఖ డి ఈ కి మరియు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిలను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్ నగర్ మల్లన్ననగర్ లింగగిరి మేజర్ ప్రక్క నుండి ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ వరకు 2.50 కి.మీ,(రోడ్డు పూర్తయింది) ఆదర్శనగర్ దక్షిణభాగం గణపవరం కాల్వ ప్రక్క నుండి బిక్యాతండ వరకు 5 కి.మీ బిక్యాతండ నుండి గణపవరం వరకు 5.కి.మీ(రోడ్డు పూర్తయింది) గణపవరం నుండి కూచిపూడి వరకు - 3 కి.మీ రోడ్లు వలన కూచిపూడి వయా అన్నారం మీదుగా బలుసుపాడు మీదుగా జగ్గయ్యపేట లింకు



ఏర్ప డుతుందనీ హుజూర్ నగర్ నుండి జగ్గయ్యపే ట కు 8 కిలోమీటర్ల రో డ్లు విస్తీర్ణం రోడ్లు విసీ_ర్ణం జరిగితే ప్రజలకు జగ్గయ్య పేట వెళ్ళుటకు మార్గం దగ్గరవుతుందని ఎగుమతిలో దిగుమ తు లకు హుజూర్ నగర్ ప్రజలకు నిత్యవసర సరుకులు తక్కువ ధరలకు అందుతా యన్నారు.

హుజూర్ నగర్ టు సూర్యాపేట ...హుజూర్ నగర్ కీత వీరయ్య మిల్లు ప్రక్క నుండి బూరుగ్గడ్డ మాచవరం వరకు 3.6 కిలోమీటర్లు బూరుగ్గడ్డ మాచవరం నుండి బేతవోలుకు - 4 కి.మీ.బేతవోలు నుండి తమ్మారెడ్డిగూడెం వరకు 4 కిలోమీటర్ రోడ్డు మరియు బిర్జ్ తిమ్మారెడ్డిగూడెం నుండి చీదెళ్ళ వరకు- 4 కి.మీ. చీదెళ్ళ నుండి సూర్యాపేట వరకు సుమారు24 కి.మీ (రోడ్డు పూర్తయింది) మిగిలిన 15.6 కిలోమీటర్లు రోడ్లు పూర్తయితే హుజూర్నగర్ నుండి సూర్యాపేటకు లింకు రోడ్లు ఏర్పడి జిల్లా హుజూర్నగర్ ప్రజలకు దగ్గర అవుతుందన్నారు

పానుగోడు నుండి దాసారం వరకు...పానుగోడు నుండి ఫత్తేపురం వరకు 6 కి.మీఫత్తేపురం నుండి కల్లూరు వరకు - 3 కి.మీఈ రోడ్ల వలన ముకుందాపురం నుండి దాసారం వరకు లింకు రోడ్డు ఏర్పడుతుంది.

బ్రిడ్జ్ లునాగార్జున సాగర్ ఎడమకాల్వపై తిమ్మారెడ్డిగూడెం వద్ద,జాన్ పహాడ్ మేజర్ కాల్వపైన ఫత్తేపురం వద్ద,బూరుగ్గడ్డ మాసారం చిన్న చెర్వుపైన,పెద్ద చెర్వు క్రింద బ్రిడ్జ్ లు ఏర్పాటు చేస్తే లింకు రోడ్లలను కలిపితే ప్రజలకు హుజూర్నగర్ నియోజకవర్గానికి రవాణా వ్యవస్థ మెరుగుపడుతుంది.

## శ్రీసిటీ అకార్డ్ స్కూల్ లో జాతీయ భద్రతా మాసోత్సవం

**- రోడ్డు ప్రమాదాల నివారణకు పశువులకు రేడియం నెక్ బెల్టుల ఏర్పాటు**

శ్రీసిటీ, స్వర్ణ సాగరం ఫిబ్రవరి 18, 2025:





జాతీయ భద్రతా మాసోత్సవంలో భాగంగా, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి మరియు రోడ్లపై సంచరించే పశువులను రక్షించడానికి శ్రీసిటీలోని అకార్డ్ స్కూల్ వినూత్న ప్రచార కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పశువులకు రేడియం రిఫ్లెక్టివ్ కాలర్ బెల్ట్లను కట్టారు. రేడియం వెలుతురుతో రాత్రి సమయంలో పశువులకు కంటి చూపు మెరుగుపడి, వాహనాలను ఢీకొనే ప్రమాదాలు తగ్గుతాయి. పాఠశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీసిటీ డైరెక్టర్ (CSR) నిరీషా సన్నారెడ్డి, అకార్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ బృందా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరీషా మాట్లాడుతూ, ఈ ఆలోచనాత్మకమైన చొరవ సామాజిక బాధ్యత పట్ల అకార్డ్ స్కూల్ నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. రేడియం రిఫ్లెక్టివ్ కాలర్ బెల్ట్ల విధానం ఇటు పశువులకు, అటు వాహనదారుల భద్రతకు ఎంతగానో ఉపయోగకరమని పేర్కొంటూ పాఠశాల యాజమాన్యాన్ని ఆమె ప్రశంసించారు.ఈ ప్రచారంలో ఇప్పటివరకు 150కి పైగా పశువులకు విద్యార్థులు ఫ్లోరోసెంట్ ఫ్లిప్-ఫ్లాప్ బెల్ట్లను ఏర్పాటు చేయగా, దీనిని మరింత విస్తరించే ప్రణాళికలతో ఉన్నారు. పశువుల యజమానులతో సమావేశమై, వారికి రేడియం బెల్ట్లను అందించడంతో పాటు జంతువులను రోడ్లపైకి రాకుండా నిరోధించేలా బాధ్యతాయుతమైన యాజమాన్యాన్ని ప్రోత్సహించే కార్యక్రమం కూడా తమ ప్రణాళికలో భాగంగా స్కూల్ ప్రిన్సిపాల్ బృందా తెలిపారు. జాతీయ భద్రతా మాసోత్సవాల సందర్భంగా రహదారి భద్రత ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించడంతో పాటు శ్రీసిటీ ప్రాంతాన్ని ప్రమాద రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడంలో తమ వంతు భాధ్యతగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు.

## ఇసుక మాఫియా కి చెక్ పెట్టేది ఎవరు.....?

**అక్రమ ఇసుక వ్యాపారానికి అడ్డాగా మారిన హుజూర్ నగర్**





స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి / 18

హుజూర్ నగర్ మండలంలో ఇసుక అక్రమ రవాణా ఇష్టారాజ్యంగా సాగుతోంది.కొందరు అధికార పార్టీ నాయకులకు మరియు అవినీతి అధికారులకు ఇసుక రవాణా అక్రమ సంపాదన కు మార్గమైంది.హుజూర్ నగర్ మండలం లోని వేములూరి వాగు పరివాహక ప్రాంతంలోని శ్రీనివాస పురం,లింగగిరి,సర్వారం గ్రామాలలో ఇసుక తవ్వకాలు జరిపి ట్రాక్టర్ల ద్వారా హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధి లోని సీసీ రోడ్ల నిర్మాణం కోసమని బూటకపు మాటలు చెప్పుకుంటూ ప్రైవేటు వెంచర్లకు,ఇతరులకు తరలిస్తూ డంపింగ్ చేసి మరీ అమ్మకాలు చేస్తూ ఇసుక మాఫియా లక్షలాది రూపాయల ప్రభుత్వ సొమ్ము దోచుకుంటున్నారు. వేములూరి వాగు నుండి సుమారు సంవత్సర కాలంగా ఇష్టానుసారంగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా అధికార యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరిస్తుంది.ట్రాక్టర్లులోకి దిగని ప్రాంతంలోకి ఎడ్లబళ్ళు,ఆటోలను దించి వాటి ద్వారా ఇసుకను నిల్వ చేసి రాత్రి వేళల్లో ట్రాక్టర్ల ద్వారా అమ్మకాలు జరిపి ఇసుకాసురులు వేలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా ఇసుక అక్రమ రవాణాపై మొక్కుబడిగా తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారు. అధికార పార్టీ నాయకుల సహకారం రెవిన్యూ పోలీస్ అధికారుల అండదండలతోనే అడ్డూ,అదుపూ లేని ఇసుక అక్రమ తరలింపు జరుగుతుందని విమర్శలున్నాయి.ఇప్పటికైనా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మాముళ్ళ మత్తులో అధికార యంత్రాంగం

**రెచ్చిపోతున్న మట్టి మాఫియా.......**

**చట్టాలు అధికార పార్టీ చుట్టాలా.........?**

**పేరుకే మైనింగ్,పర్యావరణ,రెవిన్యూ,పోలీస్ శాఖలు... ! చర్యలు శూన్యం.........!**

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి / 18

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో అధికార పార్టీ ముసుగులో మట్టి వ్యాపారానికి అడ్డాగా మార్చుకున్నారు.అనుమతులు లేకుండా నిబంధనలను విరుద్ధంగా ప్రభుత్వ,ప్రైవేట్ భూముల్లో జేసీబీలతో తవ్వి పట్ట పగలు ట్రిప్పర్లతో తరలించి యథేచ్ఛగా మట్టిదందా కొనసాగిస్తూ ప్రజల సొమ్ము దోచుకుంటున్నారు.మట్టి చట్టవిరుద్ధ తవ్వకాల వల్ల పరిసర



గ్రామాల్లో ఎకోసిస్టమ్ దెబ్బతిని పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతోంది.గ్రామాల్లో మంచినీటి కొరత పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని నిపుణులు సూచిస్తున్నారు. ఇసుక,మట్టిని తోడేస్తున్నా కనీసం అటువైపు కన్నెత్తి చూడలేని మైనింగ్,రెవెన్యూ,పోలీస్,పర్యావరణ శాఖా



అధికారుల పనితీరు సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది.మాముళ్ళ మత్తులో తూలుతున్న అధికార యంత్రాంగం తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి దర్యాప్తు జరుగుతుందని కల్లబొలి మాటలతో కాలం వెళ్ళదీస్తున్నారు.

## నక్ష సర్వే గోడపత్రిక ఆవిష్కరణ

కుప్పం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 18:



కుప్పం పురపాలక సంఘం కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన నక్ష సర్వే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. అనంతరం నక్ష సర్వే గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, టిడిపి జనసేన బిజెపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరిగొండ 2 మరియు వరిగొండ 1 గ్రామాలలో పొలం పిలుస్తోంది



**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 18**

మండలంలోని వరిగొండ 1, 2 గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంనిర్వహించారు వ్యవసాయాధికారి వి వి శిరీ ష రాణి మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అని తెలిపారు వ్యవసాయ శాఖ ద్వారా అమలయ్యే పథకాల ద్వారా రైతులు లబ్ధి పొందాలంటే రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని రైతులకు అవగాహన కల్పించారు అందరు రైతులు ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని తెలిపారు. తదుపరి శాస్త్రవేత్తలతో కలిసి వరి పొలాలను సందర్శించారు రావూరి వారి కండ్రిగ లో రైతు మధుసూదన్ రెడ్డి పొలాన్ని సందర్శించారు. ఇతను బిపిటి 5204 రకాన్ని సాగు చేస్తున్నారు నాట్లు వేసి 110 రోజులు అయినా ఇప్పటివరకు వెన్ను రావడం లేదని తెలిపారు. పొలంలో అక్కడక్కడ వెన్నులు తీసినప్పటికీ గింజ పాలు పోసుకోవడం లేదు అని తెలిపారు వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు శ్రీ ఓబయ్య గారు పరమశివ మరియు కెవికె శాస్త్రవేత్త విజయకుమార్ నాయక్ రైతు వాడిన పురుగుమందుల గురించి అడగడం జరిగినది.

thiomethaxam75+pimetrozone50 WG మందు తక్కువ వ్యవదిలో అధిక మోతాదులో . వేయడం వలన ఈ విధంగా జరిగినదని తెలిపారు. పంటకు నీరు పూర్తిగా పెట్టమని సలహా ఇచ్చారు అనేక రకాల క్రిమిసంహారక మందులను కలిపి పిచికారి చేయవద్దు ముఖ్యంగా పొట్ట దశలో పూత దశలో అవగాహన లేకుండా క్రిమిసంహారక మందులు వాడవద్దని సూచించారు. 5–6 రోజుల తరువాత మరలా ఒకసారి పంటను పరిశీలిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రసన్న విఏఏ సుమంత్ మరియు రైతులు పాల్గొన్నారు

# జ్ఞాన జ్యోతి శిక్షణా తరగతులు ప్రారంభం



**స్వర్ణసాగరం శాంతిపురం, ఫిబ్రవరి 18:**

శాంతిపురం మండలం తుమ్మిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మంగళవారం అంగన్వాడి టీచర్ల ఆరు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో అంగన్వాడీలను బలోపేతం చేసుకుంటూ పిల్లలకు ఎలాంటి నాణ్యమైన విద్యా విధానాలు మెలకువలు నైపుణ్యాలు తెలియజేయడం, జరుగుతుందని మొదటిరోజు శిక్షణా కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం టిడిపి నేత రాజ్ కుమార్ స్థానిక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భాష్యం విశ్వనాథ్, మాజీ మండల ఉపాధ్యక్షుడు నందిగం ఉదయ్ కుమార్,గుంజార్లపల్లి సర్పంచ్ జనీ,మండల తెలుగు దేశం పార్టీ ప్రదాన కార్యదర్శి పీ.వీ.నాగరాజు,ఆర్.ఎస్. మణి మాజీ ఏ.ఎం .సీ.ఉపఅధ్యడు నాగరాజు,మాజీ మాజీ తుమ్మిసిఎంపిటిసి రామచంద్ర నాయుడు, స్థానిక టిడిపి నేతలు నవీన్, శివ ,కార్తిక్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత ఎస్సీ కాలనీ భూములు దురాక్రమణ



**స్వర్ణసాగరం వీ.కోట, ఫిబ్రవరి 18:**

వి.కోట మండలం నేర్నిపల్లి గ్రామపంచాయతీకి చేరిన దయ్యాల పల్లి గ్రామంలో షెడ్యూల్డ్ కులాల నివాసాల కోసం నాలుగ దశాబ్దాల చిత్రం భూ సేకరణ జరిగింది. సదరు భూమిలో భూమి లేని దళితులు నివాసాలు ఏర్పరచుకున్నారు. గత 40 సంవత్సరాలుగా స్థిర నివాసంలో ఉన్నారు. వీకోట మండలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపు అంద ంతో కోవడంతో భూములకు ధరలు అమాంతంగా పెరిగాయి. దీన్ని గమనించిన భూస్వాములు దళితులకు చెందిన ఎల్ ఎ భూమిని తమదంటూ ఆక్రమణకు పాల్పడుతున్నారు. ఇదేమని ప్రశ్నించిన దళితులను కులం పేరుతో దూషించి భౌతిక దాడులకు దిగబడ్డారు. దళిత మహిళలను విస్త్రాలను చేసి అసభ్య పదజాలంతో దూషించారని దయ్యాలపల్లి దళితులు ఆరోపించారు. స్థానికంగా ఉన్న అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కారం అయ్యేదాకా పోరాటం చేస్తామని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట దళిత సంఘాలతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. తమ సమస్యను పరిష్కారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర కన్వీనర్ యు గణపతి, బీఎస్పీ పలమనేరు నియోజకవర్గం ఇంచార్జ్ ఎన్ శ్రీనివాసులు, బాస్ జిల్లా అధ్యక్షులు వి దొరస్వామి, బాస్ జిల్లా కార్యదర్శి శ్రీ వినోద్ కుమార్, బాస్ మండల కార్యదర్శి సురేష్ బాబు, జిల్లా కోశాధికారి నారాయణ, గ్రామస్తులు కేశవ, మహిళలు అనేకమంది పాల్గొన్నారు.

# పంచాయతీ అధికారుల్లారా స్పందించండి

**డ్రైనేజీ కాలవల బండల కింద పేరుకుపోయిన చెత్తాచెదారం**
**ఇళ్లల్లోకి చేరుతున్న డ్రైనేజీ వ్యర్థ నీరు**
**కాలనీలో ఎక్కడ చూసినా చెత్తాచెదారం**
**రోగాల బారిన పడుతున్న కాలనీవాసులు**

**కోట స్వర్ణసాగరం ఫిబ్రవరి 18**

కోట మండలం పంచాయతి పరిధిలోని శ్యామసు ందరపురం కాలనీలో డ్రైనేజీ కాలువలలో చెత్తచెదారం పేరుకు పోవడంతో కాలువలలో నీరు పోకుండా ఆగిపోయి ఇండ్లలలో నుండి వ్యర్థ నీరు కాలవలకు పోయేందుకు ఏర్పాటు చేసుకున్న పైపుల ద్వారా డ్రైనేజీ కాలవలలోని వ్యర్థ



నీరు తిరిగి ఇండ్లలోకి ప్రవేశిస్తున్నాయని, డ్రైనేజీ కాలములపై ఉన్న బండల కింద పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.అదేవిధంగా శ్యామ సుందర పురం కాలనీ మొత్తం మీద ఎక్కడ చెత్త అక్కడే ఉండడంతో దోమల బెడద ఎక్కువై ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఈ సమస్యపై పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని,స్మశాన వాటికలో ఉన్నటువంటి చేతి బోరు పంపు చాలా కాలం నుండి మరమ్మత్తులకు లోనై పనిచేయడం లేదని,ఎవరైనా చనిపోయిన వారి దహన సంస్కారాలకు,ఉత్తర క్రియలకు నీటిని ఆటోల ద్వారా తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఈ చేతి బోర్ పంపును రిపేరు చేసి నీటిని అందించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లు ముమ్మరం చేయండి

**-దేవదాయశాఖ ముఖ్య కార్యదర్శి వినయ్ చంద్**

**స్వర్ణసాగరం, శ్రీకాళహస్తి :**

శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఏర్పాట్లు ముమ్మరం చేయాలని దేవదాయశాఖ ముఖ్య కార్యదర్శి వినయ్ చంద్ ఆదేశించారు. ఈ నెల 21వ తేదీ నుంచి శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వినయ్ చంద్ తిరుపతి ప్రాంతీయ సంయుక్త కమిషనరు చంద్రశేఖర్ ఆజాద్ తో కలసి మంగళవారం ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యంగా క్యూలైన్లు, భక్తులను లోపలికి అనుమంతించే మార్గం... దర్శనం తరువాత బయటకు వెళ్లే మార్గం నుంచి ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మహాశివరాత్రి పర్వదినాన వేలాది మంది భక్తులు విచ్చేసే అవకాశం ఉన్నందున క్యూలైన్లలో భక్తుల మధ్య తొక్కిసలాట జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్యూలైన్లలో భక్తులకు తాగునీరు, మజ్జిగ, పాలు వంటివి అందచేయాలని ఆయన ఆదేశించారు. దర్శనం విషయంలో సామాన్య భక్తులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వినయ్ చంద్ ఆదేశించారు. ముక్కంటి ఆలయంలోని అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు ఇతర శాఖల అధికారులను సమన్వ యం చేసుకుని బ్రహ్మోత్స వాలు ప్రశాంతంగా జరిగే విధంగా చూడాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచు కుని ప్రణాళిక బద్ధంగా ము ందుకు పోవాలని ఆయన ఆదేశించారు. కాగా అంతకు మునుపు ముక్కంటి ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరె డ్డి అర్చకులతో కలసి దక్షిణ గోపురం వద్ద దేవదాయశాఖ ముఖ్య కార్యదర్శి వినయ్ చంద్ కు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ ప ండితులు ఆశీర్వచనం ఇచ్చారు.



అదేవిధంగా స్వామి అమ్మ వార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్ర ్మంలో ఆలయ డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఈఈ మురళీధర్ రెడ్డి, ఏఈవో లోకేష్ రెడ్డి, ప్రోటోకాల్ ఏఈవో విద్యాసాగర్ రెడ్డి, ఏఈ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో పోలేరమ్మకు చద్ది

**పోలేరమ్మ వద్ద తొలి పూజలు చేసిన గ్రామ పెదకాపు శింగారెడ్డి లక్ష్మినరసారెడ్డి...**
**ఉభయకర్తలుగా సిద్ధారెడ్డి శ్రీధర్ రెడ్డి...శుక్రవారం మహాలక్ష్మమ్మకు పూజలు...**

**కోవూరు ,స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 18**



కోవూరు మండలంలోని గంగవరం గ్రామంలోని నడి సెంటర్లో వెలసి ఉన్న పురాతన, చారిత్రాత్మక, మహిమాన్విత శ్రీ పోలేరమ్మ తల్లికి అత్యంత భక్తి శ్రద్ధలతో చద్ది మహోత్సవం మంగళవారం నిర్వహించారు.సాంప్రదాయబద్ధంగా గ్రామంలోని మహిళలందరూ కుల, మత తారతమ్యాలు లేకుండా పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేస్తుంటారు. చారిత్రాత్మక గంగవరంలో పురాతనంగా వెలసి ఉన్న ఈ పోలేరమ్మ తల్లికి నిస్వార్ధంగా సేవలు, పూజలు చేసిన ప్రతి ఒక్క కుటుంబానికి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధించినట్లు గ్రామస్థుల ప్రగాఢ విశ్వాసం. గ్రామ పెద్దకాపు శింగారెడ్డి లక్ష్మీ నరసారెడ్డి అత్యంత భక్తితో సాంప్రదాయబద్ధంగా ముందుగా ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పోలేరమ్మ వద్దకు చద్దిని తీసుకొచ్చారు. చద్ది మహోత్సవానికి విశేష ఉభయకర్తగా సిద్ధారెడ్డి శ్రీధర్ రెడ్డి దంపతులు వ్యవహరించారు. చద్ది ముద్దను గ్రామ పెద కాపు శింగా రెడ్డి లక్ష్మీ నరసారెడ్డి స్వీకరించారు. వేద కులాల వారీగా మిగతావారు స్వీకరించారు. భక్తులు, గ్రామస్థులు, చిన్నపిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని చద్దిని స్వీకరించారు. పురాతనంగా గ్రామస్థులు చల్లగా ఉండాలని, ఎటువంటి దుష్టశక్తులు గ్రామం పై పడకుండా ఉండాలని అనాదిగా వస్తున్న సంప్రదాయం... ఈ భక్తి కార్యక్రమ మహోత్సవాలు రెండేళ్ల తర్వాత గ్రామంలో ప్రారంభం అయ్యాయి. చద్ది,చలిపిండి పానకాల ఉత్సవ సమయంలో భక్తులు, గ్రామస్తులు ఎంతో శ్రద్ధగా పూజలు నిర్వహిస్తున్నారు... రెండేళ్ల తర్వాత గ్రామంలో పూజలు ప్రారంభం అవ్వడంతో గ్రామంలో సందడి నెలకొంది..

# ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంతో అర్హులందరికీ ఇళ్ల నిర్మాణం

**స్వర్ణసాగరం న్యూస్, దొరవారిసత్రం మండలం, ఫిబ్రవరి 18..**



తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలంలో మంగళవారం ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ ఆధ్వర్యంలో ఆరు మండలాల హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నందమూరి తారక రామారావు 1983 వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ స్థాపించిన సమయంలో పేదలకు పట్టెడన్నం, గూడు,గుడ్డ అన్న నినాదంతో పేద ప్రజలకు అండగా నిలిచి పేదలకు ఇల్లు లేని వారికి ఇల్లు నిర్మించి ఎన్టీఆర్ పేద ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచాడు.అదే బాటలో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదవారు ఎవరు కూడా గృహం లేకుండా ఉండకూడదనే లక్ష్యంతో పేదలకు ఎన్టీఆర్ గృహ నిర్మాణం పథకం ద్వారా పేదలు ఇల్లు నిర్మించుకోవడానికి అర్హత కలిగిన వారు నాలుగు లక్షల లతో గృహం నిర్మించుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహాయం చేస్తున్నాడని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలియజేశారు. అనంతరం ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఇంటి స్థలాలు లేనివారు స్థలం ఉండి గృహాలు లేని వారు ఆయా మండలాల్లో నమోదు చేసుకోవాలని మరియు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు మరియు మున్సిపాలిటీ ప్రాంతాల్లో రెండు సెంట్లు భూమిని ప్రభుత్వం కల్పిస్తుందని తెలియజేశారు. గత ప్రభుత్వంలో అవకతవకలను సరిచేసి పేదలకు న్యాయం చేయాలని హౌసింగ్ డిపార్ట్మెంట్ ఏఈలకు సూచించారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో ఏడు వేల దరఖాస్తుల వరకు వచ్చాయని అధికారులు ఎమ్మెల్యే కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల హౌసింగ్ ఏఈలు వర్క్ ఇన్స్పెక్టర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# భూపయ్య గిరిజన కాలని దారిపై కట్టిన అడ్డుగోడ తొలగిస్తాం.. తహసిల్దార్ హామీ!

**నాయుడుపేట.**

తిరుపతి జిల్లా నాయుడుపేట భూపయ్య గిరిజన కాలనీలో గిరిజనులకు దారి లేకుండా అడ్డంగా గోడ కట్టారని నాయుడుపేట మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద స్థానిక గిరిజనులు సిపిఎం పార్టీ గిరిజన సంఘం బీసీ సంఘం నాయకులు మంగళవారం ఉదయం 10 గంటలకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం సభ్యులు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ.. భూపయ్య గిరిజన కాలనీ దారుణంగా ఉందని కనీసం వసతులు కూడా లేకుండా ఉన్నారని వారికి రోజు వారి పనులు టౌన్ లోకి వెళ్లి ఇంటిలో పాచి పనులు చేసుకొని ఆ పూటకి ఆ పూటగడుపుతున్నారు. గిరిజన కాలనీ పాత దారి 40 సంవత్సరాల నుండి నడుస్తున్న దారి పై బిజెపి పార్టీకి చెందిన సీనియర్ నాయకులు సిమెంట్ రాళ్లతో అడ్డంగా గోడ కట్టడం దారుణం. ఈ తెలుగుదేశం కూటమి ప్రభుత్వాన్ని మేము ఒకటే అడుగుతున్నామని గిరిజనులు ఎస్సీ,ఎస్టి,బీసీ కులానికి చెందిన వారందరూ అన్నదమ్ముల లాగా కలిసిమెలిసి ఉన్నారని వారు ప్రభుత్వాన్ని



అధికారులను ఎకరాలు భూమి వారికి ఇవ్వమని అడగడం లేదని ఇల్లు కట్టించమని అడగడం లేదని అన్నారు టౌన్ లోకి నడుచుకొని వెళ్లి తమ పిల్లలు స్కూల్లో చదువుకోవడానికి వెళ్లే దారి కనీసం 10 అడుగుల దారిని లేకుండా అడ్డగించి గోడ కడితే ఈ ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు అధికారులు ఎందుకు స్పందించలేదని మేము అడుగుతున్నామని వారు అన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి హరినాథ్ మాట్లాడుతూ భూపయ్య కాలనీ గిరిజనులు నడిచే వచ్చే దారికి అడ్డంగా గోడ కడితే గిరిజనులు ఊరుకుండేది లేదని దారికి అడ్డుగోడ కట్టి గిరిజనులు పట్ల వివక్షత చూపుతున్న బిజెపి సీనియర్ నాయకుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వ్యక్తి పైన వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని లేదా మండల తాసిల్దార్ గ్రామానికి వచ్చి దారికి అడ్డంగా కట్టిన గోడను వెంటనే తొలగించాలని లేనిపక్షంలో అన్ని ప్రాంతాలలో ఉన్న గిరిజన దళిత సంఘాలకు చలో నాయుడుపేట కార్యక్రమాన్ని చేపట్టి ఆ గోడని బద్దలు కొడతామని వారు ఈ సందర్భంగా తెలుగుదేశం ఓటమి ప్రభుత్వాన్ని మండల తాసిల్దార్ ను ఈ ధర్నా సందర్భంగా హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమం అనంతరం మండల తాసిల్దార్ %రాజేంద్ర గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో వారం రోజులు లోపల గోడని తొలగించే ప్రయత్నం చేపడుతామని చెప్పడంతో ధర్నా కార్యక్రమాన్ని విరమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం స్థానిక నాయకులు శివకవి ముకుందా, రజక సంఘ% నాయకులు పుట్టయ్య, భూపయ్య కాలనీ అధ్యక్ష కార్యదర్శులు అంకయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భూమి కలిగిన ప్రతి రైతుకు 11 అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య

### రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

### మండల వ్యవసాయాధికారి బి. సంపత్ కుమార్

సి యస్ పురం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 18:

సాగు భూమి ఉన్నటువంటి ప్రతి రైతు రైతు సేవ కేంద్రంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయధికారి బి. సంపత్ కుమార్ తెలిపారు. ఈరోజు సిఎస్పురం మండలంలోని దర్శి గుంటపేట మరియు కొత్తపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగముగా గ్రామంలో సాగు చేసినటువంటి వరి పంటను పరిశీలించారు, ప్రస్తుతం వరి పంటలో కాండం తొలిచే పురుగు గమనించడం జరిగింది, దీని నివారణకు తీసుకోవలసినటువంటి సమగ్ర సస్యరక్షణ పద్ధతులను గురించి రైతులకు వివరించడం జరిగింది, అనంతరం రైతుల తోటి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ మాట్లాడుతూ రబీ సీజనకు సంబంధించి సాగు చేసినటువంటి ప్రతిపంట తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలనని తెలిపారు. పంట నమోదు పూర్తి అయిన తర్వాత మీరు సాగు చేసినటువంటి పంట, సర్వే నెంబరు ఖాతా నెంబరు, విస్తీర్ణము ఒకసారి వెరిఫై చేసుకొని తంబు వేసి ధ్రువీకరించవలెనని తెలిపారు. అలాగే సాగు భూమి ఉన్నటువంటి ప్రతి రైతు తప్పనిసరిగా ఈనెల 24వ తేదీ లోపు ఫార్మర్ రిజిస్టరీ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు,ఫార్మర్ రిజిస్ట్రీ అనేది భూమి కలిగిన ప్రతీ రైతుకు ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఇవ్వడం



ద్వారా వ్యవసాయ సేవలను, సులభతరం పారదర్శకంగా మరింత అందుబాటులోనికి తీసుకురావడం ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్టరీ పోర్టల్ నందు రైతు వివరాలు నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడి 11అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య అని తెలిపారు, భూ ఆధారిత రైతు పథకాలైన పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ, సబ్సిడీ పైన వ్యవసాయ పనిముట్లు తదితర పథకాలకు నేరుగా పొందే వీలు కలుగుతుందని తెలిపారు, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగితే సత్వర పరిహారం పొందాలన్నా కూడా తప్పనిసరిగా ఈ గుర్తింపు సంఖ్య ఉండాలని తెలిపారు అదేవిధంగా నీటిపారుదల, తెగుళ్ల నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడంలో కూడా తోడ్పడుతుందని తెలిపారు. రైతులు ఆధార్ నెంబరు, ఆధారు నెంబర్ కు లింక్ అయినటువంటి ఫోను నెంబరు మరియు పట్టాదారు పాస్ పుస్తకం లేదా 1 బి తీసుకొని మీకు దగ్గరలో గల రైతు సేవా కేంద్రం దగ్గరకు వెళ్ళినట్లయితే ఫార్మర్ రిజిస్టరీ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. కావున రైతులందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పావలి. శ్రీనివాసులు, గ్రామ వ్యవసాయ సహాయకులు అనూష, ఎం.వెంకటేశ్వర్లు గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి జాతరలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి మడకశిర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్.ఎల్ ఈరలక్కప్ప



అగళి స్వర్ణ సాగరం ఫిబ్రవరి 18

అగళి మండలం నరసాంబుధి పంచాయతీ రత్నగిరి కొల్లాపూర్ లక్ష్మీదేవి జాతర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడకశిర వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ఎస్ ఎల్ ఈరలక్కప్ప హాజరయ్యారు. వారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు అనంతరం రత్నగిరి కొల్లాపూర్ లక్ష్మీదేవి దేవాలయం కమిటీ చైర్మన్లు ప్రత్యేకంగా ఆహ్వానించి శాలువ పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వైసి గోవర్ధన్ రెడ్డి, శ్రీ సత్య సాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జమ్మానిపల్లి మూర్తి, మండల రూరల్ కన్వీనర్ రామిరెడ్డి, అగలి మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, అలాగే వైఎస్ఆర్ సీపీ నాయకులు నాగభూషన్ రెడ్డి, కురుబ శేషాద్రి, బాలారెడ్డి, నరసింహ,రంగనాథ్, స్థానిక నాయకులు సోషల్ మీడియా కన్వీనర్ నారాయణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఈరన్న, సీనియర్ నాయకులు భోజే గౌడ్, తిమ్మరాజు, హనుమంతరాయప్ప లెక్చరర్, తిమ్మరాయప్ప, మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు


## కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు

అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 18



. మండలంలో ఎంపీడీవో కార్యాలయం నందు కార్పొరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ పరిధిలో 74 మంది దరఖాస్తు చేసుకోగా 44 మంది ఇంటర్వ్యూలో హాజరైనారు. కెనరా బ్యాంక్ మరియు యూనియన్ బ్యాంక్ పరిధిలో వివిధ కార్పొరేషన్ రుణాల కోసం 104 మందిదరఖాస్తు చేసుకోగా 72 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఎ. ఓ. ఆరాధ్య తెలిపారు ఈ కార్యక్రమంలో హేమావతి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్, అమరాపురం యూనియన్ బ్యాంక్ మేనేజర్ పాల్గొన్నారు.వివిధ శాఖల అధికారులు అభ్యర్థులు బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవతార్ మెహర్ బాబా 131వ అవతరణ మహోత్సవ వేడుకలు



ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 18:

ధర్మవరం పట్టణములోని పోతుకుంట రోడ్డు, పెనుజూరు కాలనీలో(గిర్రాజు కాలనీ) అన్నపూర్ణేశ్వరి ఆలయం ఎదురుగా గల అవతార్ మెహర్ బాబా సెంటర్లో అవతార్ మెహర్ బాబా 131 వ అవతరణ (జన్మదిన) మహోత్సవ వేడుకలను ఈనెల 25వ తేదీన నిర్వహిస్తున్నట్లు మెహర్ బాబా సెంటర్ కార్యదర్శి పెనుజూరు రమేష్ సుజాత, నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన తోటి వారిని ప్రేమించడమే భగవంతుని ప్రేమించడానికి అత్యంత ఆచరణ సాధ్యమైన విధానమని, మానవసేవే మాధవసేవ అన్న స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అమలు పరచాలని తెలిపారు. ఇతరుల లోపాలను చూడడానికి బదులు, మనకు మనం ఆత్మవలోకనం చేసుకోగలిగినట్లయితే మనము భగవంతుని ప్రేమించినట్లు అవుతుందని తెలిపారు. అవతారుడి అవతరణను సృష్టికి తెలియజేయడమే సేవకుల లక్ష్యము అని తెలిపారు. మెహర్ బాబా జన్మదిన వేడుకల సందర్భంగా ప్రేమిక సహవాసును ఈ నెల 25వ తేదీ మంగళవారం తెల్లవారుజామున 4.45 నిమిషాల నుండి మధ్యాహ్నం 1:30 వరకు వివిధ సేవా కార్యక్రమాలు, ప్రేమిక ఉపన్యాసాలు, పాటలు ఉంటాయని తెలిపారు. సప్తవర్ణ పతాకమును ఆవిష్కరించుట, వాటి ప్రాముఖ్యతను తెలియజేయుట, మ్యూజికల్ చైర్స్, హాస్టల్ విద్యార్థులకు బుక్స్ పెన్నులు, బాబా ఫోటో, స్వీటు పంపిణీ చేయుట, స్లిప్స్ కార్యక్రమం, మెహర్ బాబా అవతారుడి అవతరణ విశిష్టత, ముఖ్యములచే సత్య ప్రేమ సందేశములు వినిపించుట, మెహర్ బాబా సంకీర్తన, ప్రవచనాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఇదే రోజు రక్తదాన శిబిరము కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఆదివారము మెహర్ బాబా సెంటర్ యందు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వృద్ధులకు, వికలాంగులకు, ఉచిత వైద్య చికిత్సలతో పాటు మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయబడే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మెహర్ బాబా జయంతి వేడుకలో అధిక సంఖ్యలో మెహర్ బాబా ప్రేమికులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ కేసుపై విచారణ చేసిన డి.ఎస్.పి


అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి18



మండల పరిధిలో హాలుకూరు గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఎస్సీ ఎస్టీ కేసు దర్యాప్తు భాగంగా పెనుకొండ డిఎస్పి వై. వెంకటేశ్వర్లు మంగళవారం విచ్చేసి సాక్షులను మడకశిర రూరల్ సీఐ ఏ.రాజకుమార్ అమరాపురం ఎస్ఐ ఇషాక్ బాషా సమక్షంలో విచారణ చేపట్టారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థినులకు బాల్య వివాహంతో పాటు సైబర్ క్రైమ్ ల గురించి అవగాహన కల్పించారు.

# భైరవకోనను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి





### రెండు కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతాం

### ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

సియస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 18:

జిల్లాలోని ప్రముఖ పర్యాటక పుణ్యక్షేత్రమైన భైరవకోనను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. భైరవకోనలో మంగళవారం మహాశివరాత్రి ఉత్సవాల గురించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. భైరవకోనను మంచి క్షేత్రంగా అభివృద్ధి చేసుకుందామన్నారు. రాబోయే రోజుల్లో రెండు కోట్ల రూపాయల నిధులతో భైరవకోనలో అభివృద్ధికి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అధికారులు బృందాలుగా ఏర్పడి అన్ని వసతులు సమకూర్చాలన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు. భక్తుల నడక మార్గంలో రాళ్లగుట్టలను తొలగించాలని రోడ్ల మార్గంలో వాహనాల రాకపోకలకు జంగిల్ క్లియరెన్స్ చేయాలని మహిళా భక్తులకు ప్రత్యేక టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని బస్సు పార్కింగ్ పొంగళ్ళు తదితర ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధిక లందరూ బృందాలుగా ఏర్పడి అన్ని వసతులు ఏర్పాటు చేయాలని కోరారు అనంతరం జలపాతాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో వంశీకృష్ణారెడ్డి ఆలయ అర్చకులు శేష వస్త్రాలతో సత్కరించి ఆశీర్వచనాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఈవో వంశీకృష్ణారెడ్డి ముప్పాళ్ళ శ్యామ్ సుందర్ రాజు కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్ డి ఎల్ డి ఓ శ్రీనివాసరెడ్డి ఆర్డబ్ల్యూఎస్, ఎలక్ట్రికల్ ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ మండల పరిషత్ రెవిన్యూ తదితర శాఖ అధికారులు మరియు మండల టిడిపి నాయకులు బొబ్బూరి రమేష్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, బోయళ్ల నారాయణరెడ్డి నాగిశెట్టి చిన్న మాల కొండయ్య, బత్తుల వెంకటాద్రి, గుంటిమడుగు వెంకట రామ రాజు, చెరుకుపల్లి వెంకటరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

ప్రకాశం

ఒంగోలు గుంటూరు శ్రీసత్యసాయి

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9966555303

## రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేయించుకోండి ఏవో మంజునాథ్

అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 18:





మండల వ్యాప్తంగా ఉన్న చిన్న సన్న మరియు ప్రతి రైతు పాసుపుస్తకం కలిగిన వారు రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ కింద రైతు విశిష్ట సంఖ్య కోసం నమోదు చేయించుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే పథకాలను ఏ ఇతర సబ్సిడీ, పంట నష్ట రాయితీ వస్తువులు ఇలాంటి వాటి అన్నింటికీ ఈ యొక్క రైతు విశిష్ట సంఖ్య ఉపయోగపడుతుందన్నారు. కావున మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా రైతు విశిష్ట సంఖ్య రిజిస్ట్రేషన్ పంచాయితీ కార్యాలయం నందు మరియు రైతు సేవా కేంద్రాలలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వారి దగ్గర నమోదు చేయించుకోవాలని ఆయన తెలిపారు. మరి ముఖ్యంగా రైతు భరోసా లబ్ధిదారులు కచ్చితంగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ రిజిస్ట్రేషన్ కు కావాల్సిన ఆధార్ కార్డు జిరాక్స్, ఆధార్ లింక్ అయినా ఫోన్, పొలం పాస్ పుస్తకం జిరాక్స్ లో తీసుకొని వెళ్లాలని ఆయన తెలియజేశారు.

## స్వచ్ఛ భారత్ కార్మికులకు జీతాలు వెంటనే చెల్లించాలి



సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 18:

సి యస్ పురం మండలంలోని పంచాయతీ గ్రామాల్లో నిరంతరం స్వచ్ఛభారత్ కింద పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు వెంటనే చెల్లించాలని స్వచ్ఛభారత్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం వినతి పత్రం అందజేశారుచేశారు. రెండు సంవత్సరాలుగా జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నామని వెంటనే జీతాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ఎస్ తిరుపతిరెడ్డి, ఏ.దయానందం, సంగటి భాస్కర్, చిన్నయ్య, కుక్కల వెంకటేశ్వర్లు, నందిపోగు జాన్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి మహోత్సవ ఆహ్వాన పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఉగ్ర



సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 18.

జిల్లాలోని ప్రముఖ పర్యాటక పుణ్యక్షేత్రమైన భైరవకోనలో మహాశివరాత్రి మహోత్సవాల ఆహ్వాన పోస్టర్లను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భైరవకోన దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వంశీకృష్ణ రెడ్డి, ముప్పాళ్ళ శ్యామ్ సుందర్ రాజు, కనిగిరి ఆర్డీవో కేశ వర్ధన్ రెడ్డి, డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్, డి ఎల్ డి ఓ శ్రీనివాసరెడ్డి ఆర్ డి బి ఎస్ ఎలక్ట్రికల్ ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ మండల పరిషత్ రెవిన్యూ తదితర శాఖ అధికారులు మరియు బొబ్బూరి రమేష్, మన్నేపల్లి శ్రీనివాసులు, బోయళ్ల నారాయణరెడ్డి, నాగిశెట్టి చిన్న మాలకొండయ్య, బత్తుల వెంకటాద్రి, గుంటి మడుగు వెంకట రామరాజు, చెరుకుపల్లి వెంకటరెడ్డి, భైరవకోన ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ లోక్అదాలత్ను సద్వినియోగం చేసుకోండి



జడ్జి కె. భరత్ చంద్ర

కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 18:

జాతీయ లోక్అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలని కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి కె. భరత్ చంద్ర అన్నారు. ఈ మేరకు జడ్జి మాట్లాడుతూ మార్చి 8న కనిగిరి కోర్టులో నిర్వహించనున్న లోక్ అదాలత్లో రాజీకి అనుకూలమైన సివిల్, క్రిమినల్, ప్రీ లిటిగేషన్ కేసులను ఇరుపార్టీల అంగీకారంతో పరిష్కరించుకోవచ్చన్నారు. పోలీసులు, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్ లు దీనిపై కక్షిదారులకు అవగాహన కలిగించాలని సూచించారు.

# భక్తి భావనతోనే మనశ్శాంతి లభిస్తుంది

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 18:



ప్రజలందరూ భక్తి భావనతోనే ఉన్నప్పుడే మనశ్శాంతి, చక్కటి సంతోషం, తృప్తి లభిస్తుందని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరు రమణయ్య, వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు పోలమడ రూప రాగిణి, కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ పిన్ను ప్రసాద్, యువజన సంఘం అధ్యక్షులు దేవతా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేపిటివీధిలోని కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో వాసవి మాత ప్రతిష్ట జరిగి 22 సంవత్సరాలు పూర్తి అయి 23వ సంవత్సరములో అడుగు పెట్టిన సందర్భంగా వేడుకలను ఆర్యవైశ్యులు, వాటి అనుబంధ సంస్థ వారు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి క్షీరాభిషేకం తో పాటు ప్రత్యేక పూజలను అర్చకులు నిర్వహించారు. మూలవిరాట్ అమ్మవారి విగ్రహానికి పాలాభిషేకం, పంచామృతాభిషేకముతో పాటు వాసవి పారాయణం, లక్ష్మీ శోభాని పారాయణమును మహిళలు నిర్వహించారు. అనంతరం వాసవి మాత యొక్క కథను అర్చకులు తెలియజేశారు. తదుపరి తీర్థ ప్రసాదాలతో కార్యక్రమం వేడుకలు ముగిసింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు, ఆర్యవైశ్య అనుబంధ సంస్థ కమిటీ వారు, భక్తాదులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ 398 వ జయంతి వేడుకలు జయప్రదం చేయండి

చత్రపతి శివాజీ మహారాజ్ మరాఠా సంఘం

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 18:



చత్రపతి శివాజీ 398వ జయంతి ఉత్సవ వేడుకలను విజయవంతం చేయాలని చత్రపతి శివాజీ మహారాజ్ మరాఠా సంఘము, సకుల సాలే సమాజము, అంబా భవాని ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని సాలే వీధిలో గల అంబా భవాని దేవాలయంలో ఈ వేడుకలు యొక్క పూజలు నిర్వహిస్తామని తెలిపారు. విశిష్ట అతిథిగా ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ కుండా చౌడయ్య, స్వకుల సాలె మహిళా సంఘం అధ్యక్షురాలు గాయ క్వాడే చంద్రకళ, మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ ప్రకాష్, అనిల్ కదం, జి. గంగాధర, వెంకటేశులు, సరోధి కృష్ణమూర్తి హాజరవుతున్నట్లు తెలిపారు. జ్యోతి ప్రజ్వలన, శివాజీ చిత్రపటం ఆవిష్కరణ, తదుపరి శివాజీ చిత్రపటంతో బ్రహ్మోత్సవం, మండల పరిధిలోని గొట్లూర్ లో గల విగ్రహానికి చీరాభిషేకం పుష్ప అలంకరణ నిర్వహిస్తామని తెలిపారు. అధ్యక్షుడు జి, గంగాధర్, ఉపాధ్యక్షులు మరాఠా జాదవ్ హరి, సహకార దర్శి జుజారు నాగరాజు, అధ్యక్షులు సరోదే కృష్ణమూర్తి, కేహెచ్. రాజా, కే హెచ్. జగదీష్ పాల్గొన్నారు.

# ఖైదీల సమస్యలకు ఉచిత న్యాయవాదులను ఏర్పాటు చేస్తాం

అనంతపురం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 18:



ధర్మవరం సబ్ జైలు లోని ఖైదీలందరికీ కూడా తమ సమస్యల పరిష్కారం కొరకు ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని అనంతపురం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సబ్ జైలును వారు ఆకస్మికంగా తనకి నిర్వహించారు. అనంతరం జైలులో ఉన్న ఖైదీలతో ముఖాముఖిగా మాట్లాడి వారు ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. బ్యారెకులు, వంటగది, ఖైదీల గదులు, కార్యాలయ గదులను వారు పరిశీలించారు. అనంతరం ఖైదీల రిజిస్టర్లు వారు తనిఖీ చేశారు. ఖైదీలుగా మీరు సబ్ జైలులో మంచి ప్రవర్తనగా ఉండాలని, కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని మంచి వ్యక్తిగా మెలగాలని వారు సూచించారు. నాణ్యమైన భోజనాన్ని ఖైదీలకు వడ్డించాలని, అన్ని సదుపాయాలు సక్రమంగా ఉండే విధంగా చర్యలు గైకొనాలని సబ్జైక్టు బ్రహ్మారెడ్డికి సూచించారు. ఖైదీలు సత్ప్రవర్తనతో మెలిగి సబ్జైల్ అధికారి వద్ద మంచి గుర్తింపు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బాలసుందరి, బిల్లే రవీంద్ర, ప్యారా లీగల్ వాలంటీ ర్ షామీర్ భాష, సబ్ జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

# ఘనంగా కడియాల వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు



దర్శి, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 18:

కడియాల హాస్పిటల్స్ అధినేత ప్రజా వైద్యుడు రాష్ట్ర టీడీపీ డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షులు, మా మార్గదర్శి కడియాల వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలను దర్శి నియోజకవర్గ తెలుగు తమ్ముళ్లు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా దర్శి కురిచేడు రోడ్ లోని శ్రీ షిరిడి సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం, కేక్ కటింగ్ పండ్లు, మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని సీనియర్ టిడిపి నాయకులు, నీటి సంఘం డిసి అధ్యక్షులు కామిరెడ్డి వెలుగొండరెడ్డి, గొర్రె సుబ్బారెడ్డి, టిడిపి యువనాయకులు దారం సుబ్బారావు, దర్శి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ, నియోజకవర్గ ఐ టి డి పి అధ్యక్షులు యస్. వి. రామయ్య, క్లస్టర్ నారపుశెట్టి మధు, కౌన్సిలర్ లు, మండల టిడిపి నాయకులు సానే సుబ్బయ్య, టౌన్ టిడిపి అధ్యక్షులు వాసు, టిడిపి యువనాయకులు కర్నా శ్రీను, తెలుగు యువత కల్లూరి సుబ్బు, నీటి సంఘం అధ్యక్షులు మల్లి, మారం శ్రీనివాస రెడ్డి, బత్తుల శ్రీనాద్, సతీష్, సుబ్బారెడ్డి, యాదల గురునాధం, నాగూర్, అంజయ్య, యాదల వెంకటేశ్వర్లు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్షలు నిర్వహించాలి

మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 18:

పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రవేశపెట్టారని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం కనిగిరి పట్టణంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రక్త పరీక్షలు చేయు ల్యాబ్ ను పరిశీలించి ప్రజలు ఫిర్యాదు మేరకు గడచిన ఏడు నెలల నుండి రక్త పరీక్షలు చేయడం లేదని తెలుపగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రక్త పరీక్షలు చేయు నిపుణులను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకోగా రక్త పరీక్షలకు సంబంధించిన మందులు లేకపోవుటవలన పరీక్షలు చేయలేకపోయామని వారు తెలిపారు. ప్రభుత్వం ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు అర్బన్ ప్రాథమిక వైద్యశాలలో రక్త పరీక్షలకు సంబంధించిన మందులు వెంటనే సమకూర్చినట్లయితే పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. అనంతరం సిబ్బంది యొక్క అటెండెన్స్ రిజిస్టర్లను ఓ పి రిజిస్టర్ ను పరిశీలించి ప్రతిరోజు ఎంతమంది పేషెంట్లకు వైద్యం అందిస్తున్నారని సంబంధిత ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 7 గురు విధులకు హాజరై ముగ్గురు మాత్రమే విధుల్లో ఉన్నారు. మిగతా వారు ఎక్కడకి వెళ్లారని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యాధికారులు పేదప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలన్నారు. వైద్య అధికారులు



విధులు పట్ల అలసత్వం వహించి పేద ప్రజలకు వైద్యం అందించకపోతే ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వ పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

# వేసవిలో తాగునీటి సమస్య పై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు





అధికారులకు ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు ఎం.ఎస్.రాజు మరియు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 18

మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణ చర్యల్లో భాగంగా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు ఎం.ఎస్. రాజు హెచ్చరించారు. మడకశిరలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఆధ్వర్యంలో ఆర్ డబ్ల్యూఎస్, ఎంపీడీఓలు, పీఆర్ శాఖల అధికారులతో వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. తాగునీటి సమస్యకు వచ్చిన నిధులను కేవలం తాగునీటి కోసమే ఖర్చు చేయాలని ఇతర పనులకు వినియోగించకూడదని అధికారులకు ఆదేశించడం జరిగింది. 5 మండలాల్లో తాగునీటి సమస్య ఉందని ఎవరైనా రోడ్డెక్కితే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి కావాల్సిన నిధులు, ఇతర సౌకర్యాల కల్పన కోసం నియోజకవర్గం ఎమ్మెల్యేగా రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో మాట్లాడి తోడ్పాటు అందిస్తానని తెలియజేయడం జరిగింది. గ్రామాల్లో ఉన్న రక్షిత మంచినీటి పథకాలతో పాటు శ్రీరామ్ రెడ్డి తాగునీటి పథకం ద్వారా వచ్చే తాగునీటిని కూడా వినియోగించుకుని సమస్య లేకుండా చూడాలి. పంచాయతీల్లో ఉన్న ప్రతి ఎన్టీఆర్ సుజల ప్రవంతి తాగునీటి శుద్ధ జల కేంద్రాలను వెంటనే పనిచేసేలా చేసి ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మండల కన్వీనర్లు జెడ్పిటిసి సభ్యులు పాల్గొన్నారు.

# రెండు బైకులు ఢీ



ఒకరు మృతి.. ఇద్దరికి తీవ్ర గాయాలు

చిట్టమూరు, స్వర్ణసాగరం :

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కలుగుర్తిపాడు,చిల్లమూరు క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం చోటు చేసుకుంది.స్థానికుల వివరాలు మేరకు కల్లూరు గ్రామానికి చెందిన ఎస్కే మస్తాన్ మొలకలపూడిలోని అత్తగారి ఇంటి నుండి కల్లూరు కి వెళుతుండగా చిల్లమూరు గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం, రాజయ్య ద్విచక్ర వాహనంపై చిల్లమూరుకు వస్తున్న సమయంలో ఎదురెదురుగా వస్తున్న ఒకరినొకరు ఢీకొనడంతో కల్లూరు గ్రామానికి చెందిన ఎస్కే మస్తాన్(40) అక్కడికక్కడే మృతి చెందగా రాజయ్య, సుబ్రహ్మణ్యం లకు తీవ్ర గాయాలు కావడంతో సమాచారం అందుకున్న చిట్టమూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రాజయ్య,సుబ్రహ్మణ్యంను 108 సహాయంతో ఆస్పత్రికి తరలించారు.మృతి చెందిన మస్తాన్ మృతి దేహాన్ని పంచినామా నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నటు తెలిపారు.

# ప్రభుత్వాసుపత్రిలో ఎక్స్-రే, ఈసిజి సౌకర్యాలు కల్పించాలి

సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి యస్ కె వై మస్తాన్

సి యస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 18.



సి యస్ పురం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఈసిజి, ఎక్స్-రే సౌకర్యం లేక ఆర్థిక ఇబ్బందుల వల్ల దూర ప్రాంతాలలోని ఆసుపత్రులకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎస్.కె వై పెద్ద మస్తాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రవేశపెట్టారని ఈసీజీ, ఎక్స్-రే సౌకర్యము లేక అనారోగ్యానికి చెందినవారు నడవలేని వారు ఆర్థిక స్థోమత లేని నిరుపేదలు దూరప్రాంతాలలోని ఆస్పత్రులకు వెళ్లలేక నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వము తరచుగా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పుకుంటున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో కనిపించడం లేదని అన్నారు. సిఎస్పురం మండలం నుండి చుట్టుపక్కల గ్రామాలలో నుండి వచ్చేవారు ప్రాథమిక సేవలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లను అడగగా ఇక్కడ ఈసీజీ, ఎక్స్- రే సౌకర్యాలు లేవని పక్కన ఎక్కడైనా ఈసీజీ, ఎక్స్-రే తీయించుకొని వస్తే వైద్యం చేస్తామని తెలిపారని అన్నారు. ఈ రోజుల్లో ఎక్కువమంది పేషెంట్లు ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రికి వస్తున్న సందర్భంలో ఈసీజీ ఎక్స్-రే సౌకర్యాలు లేకపోవటంతో ప్రాథమిక చికిత్సకు అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి పేద ప్రజల కోసం మెరుగైన వైద్యము అందించుటకు సిఎస్పురం ప్రభుత్వ ఆసుపత్రికి, ఈసీజీ, ఎక్స్-రే సౌకర్యాలు కల్పించాలని కోరారు.

# జ్ఞాన జ్యోతి కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్



వీకోటస్వర్ణ సాగరం ఫిబ్రవరి 18

చిత్తూరు జిల్లా వీకోట లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్నటువంటి అంగన్వాడి ఉద్యోగుల శిక్షణ కార్యక్రమం లో భాగంగా ఆరవ రోజు అయిన ఈ రోజు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ జి శ్రీనివాసులు పాల్గొని రిబ్బన్ కట్ చేసి, జ్ఞాన జ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభిచారు . శిక్షణ కార్యక్రమాన్ని గురించి మాట్లాడుతూ రాబోవు వేసవికాలం రోజులలో పిల్లలకు తీసుకోవలసిన విద్య వైద్యం ఆరోగ్యం విషయాల గురించి అంగన్వాడి వర్కర్లతో చర్చించి వారికి సూచనలు, సలహాలు ఇవ్వడం అయినది. ఈ కార్యక్రమానికి వి కోట మండల సహాయ ఎంఈఓ మురుగేష్ అంగన్వాడి ప్రాజెక్టు సూపర్వైజర్ అరుణశ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాజీపేట ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులు మురళి రాఘవేంద్ర రియాజ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ కు రైల్వే స్టేషన్లో ఘన స్వాగతం



రేణిగుంట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 18

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణకు రేణిగుంట రైల్వే స్టేషన్ నందు సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి, రేణిగుంట మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి ఘనంగా స్వాగతం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా బుధవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో తిరుపతి అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే నిరసన ధర్నాకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొనడానికి తిరుపతికి వస్తున్న సందర్భంగా రేణిగుంట రైల్వే స్టేషన్ లో ఆ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికినట్టు సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మోహన్ రెడ్డి వై ఎస్ మణి, తులసి రాజన్, కార్తిక్ , వివిధ ప్రజా సంఘాల నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# కరుడుగట్టిన నేరస్థుడు వంశీ పైన ఉన్న ప్రేమ , జగన్ రెడ్డికి దళితుల పైన లేదు

### చిత్తూరు జిల్లా టిడిపి నాయకుల ప్రెస్ మీట్

తవణంపల్లె స్వర్ణసాగరం ఫిబ్రవరి-18

ఒక దళితున్ని కిడ్నాప్ చేసి కోట్టి, చిత్రహింసలు గురిచేసిన వల్లభనేని వంశీ అనేటువంటి ఒక కరుడుగట్టిన నేరస్థున్ని విజయవాడ జిల్లా జైలుకు వచ్చి పరామర్శించడానికి జగన్మోహన్ రెడ్డికి సమయం ఉంది, కానీ వంశీ చేతులో దారుణంగా దెబ్బలు తిని కిడ్నాప్ గురైనటువంటి దళితుల్ని పరామర్శించడానికి జగన్మోహన్ రెడ్డికి టైం లేకపోవడం దురదృష్టకరం. మాట్లాడితే నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, అని ఊదరగొట్టడం తప్పించి మరొకటి లేదు. ఒక దళితున్ని కొట్టి చంపి డోర్ డెలివరీ చేసిన అనంతబాబుని వెనకేసుకొచ్చేదానికి సమయం ఉంది, కానీ డ్రైవర్ సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏ రోజైనా పరామర్శించి ఆదుకున్న సందర్భం ఉందా.? మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచేటువంటి వంశీని జగన్ రెడ్డి వెనకేసుకుని వస్తున్నాడు. తన హయాంలో జరిగినటువంటి నరమేధాన్ని ,అరాచకాన్ని మరిచిపోయి శ్రీరంగనీతులు వల్లిస్తున్నాడు. వంశీ గన్నవరం నియోజకవర్గంలో చేసినటువంటి దాడులు, హత్యాయత్నంలు, హత్యలు, ఇసుక స్మగ్లింగ్, అక్రమ గ్రైనేట్ మాఫియా, వీటన్నిటికీ జగన్ రెడ్డి బాధ్యత వహించాల్సిందే. తన హయాంలో ఇంత పెద్ద అరాచకాన్ని సృష్టించి రాష్ట్రంలో పేరు మోసినటువంటి క్రిమినల్ గ్యాంగ్ నడిపినటువంటి వ్యక్తి వల్లభనేని వంశీ. అటువంటి వ్యక్తిని పరామర్శించి నేనున్నాను అని భరోసా ఇవ్వడం చూస్తుంటే రానున్న రోజుల్లో జగన్మోహన్ రెడ్డి వ్యూహం ఏదో అర్థమవుతుంది. మాట్లాడితే వైసీపీ కార్యకర్తలు ధైర్యంగా ఉండండి ధైర్యంగా ఉండండి చెబుతూనే తానే రాష్ట్రంలో లేకుండా బెంగళూరులో కాపురం ఉంటున్నాడు. ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి తన పందా మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన కేవలం రౌడీలుకి, గూండాలకి, సంఘవిద్రోసక్తులకే వర్తిస్తుంది. మంచివారికి ఎప్పుడు గుడ్ బుక్ పరిపాలన అందిస్తాం. ఈ యొక్క ప్రెస్మీట్లో టిడిపి టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ సప్తగిరి ప్రసాద్, టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిష్టియన్ సెల్ అధ్యక్షుడు మెషాక్, తెలుగు రైతు కార్యదర్శి బాబు నాయుడు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మధు యాదవ్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి షబ్బీర్ భాష, సురేష్, రవి తులసి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.




# పరిశ్రమకు తాళాలు- వీధిన పడ్డ కార్మికులు..



### గత పరిశ్రమ అప్పులతో సంబంధం లేదంటున్న యాజమాన్యం....

పెళ్లకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 18.

మండలంలోని పెన్నేపల్లి గ్రామం వద్ద ఉన్న ఓ పరిశ్రమకు విజయవాడకు చెందిన ఓ బ్యాంక్ అధికారులు మంగళవారం తాళాలు వేయడంతో పరిశ్రమలోని కార్మికులంతా వీధిన పడ్డారు. గ్రామంలో ఉన్న రాఘవేంద్ర ఇండస్ట్రీస్ కంపెనీలో సుమారు 30 మంది కార్మికుల పనిచేస్తున్నారు. అయితే రాఘవేంద్ర ఇండస్ట్రీస్ కు ఎలాంటి సంబంధం లేని విజయవాడకు చెందిన బ్యాంక్ అధికారులు పరిశ్రమ గేట్లుకు తాళాలు వేయడంతో అక్కడ పనిచేసే కార్మికులంతా వీధిన పడ్డారు. గతంలో ఉన్న పరిశ్రమను రాఘవేంద్ర ఇండస్ట్రీస్ కంపెనీ యాజమాన్యం అద్దెకు తీసుకుని గత కొంతకాలంగా 30 మంది కార్మికులచే కంపెనీ నడిపిస్తున్నారు. అయితే విజయవాడకు చెందిన బ్యాంకు నుండి గతంలో ఉన్న కంపెనీ అప్పు తీసుకున్నట్లు, తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి పోవడం వల్ల కంపెనీకి తాళాలు వేస్తున్నట్లు బ్యాంకు ప్రతినిధులు తెలిపారు. కానీ గతంలో ఉన్న కంపెనీకి రాఘవేంద్ర ఇండస్ట్రీస్ కు సంబంధం లేదని, తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కంపెనీలో ఉన్న యంత్రాలు వస్తు సామాగ్రి లను లోపల ఉంచి, కార్మికులను బయటకు పంపి వేసి గేట్లకు తాళాలు వేశారు. దాంతో ఇక్కడ పని చేసే 30 మంది కార్మికులు వీధిన పడ్డారు. ఈ విషయమై న్యాయస్థానం స్పందించి కార్మికులకు ఉపాధి కల్పించేలా న్యాయం చేయాలని కోరుతున్నారు.

# మన న్యూస్ అప్ ను లాంచ్ చేసిన పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళి మోహన్



స్వర్ణసాగరం పూతలపట్టు ఫిబ్రవరి-18

పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ గారి చేతుల మీదుగా మన న్యూస్ యాప్ లాంచింగ్ కార్యక్రమం జరిగింది మంగళవారం ఉదయం తిరుపతి లో ఎమ్మెల్యే మురళీమోహన్ గారి స్వగృహమునందు మన న్యూస్ యాప్ పత్రిక మరియు ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు సమక్షంలో మన న్యూస్ యాప్ ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పత్రికా రంగంలో ఒడిదుడుకులను ఏ విధంగా ఎదుర్కోవాలో వివరించారు అలాగే జర్నలిస్టులకు ఎప్పుడు సపోర్టుగా ఉంటామని హామీ ఇచ్చారు. వ్యక్తుల, సంస్థల వైఫల్యాలను ఎత్తిచూపటమే జర్నలిజం అని అన్నారు, ఏ తప్పు జరిగిన ప్రశ్నించడం, నిలదీయడమే జర్నలిస్టుల నైతిక విలువలని అన్నారు. మీడియా ప్రశ్నించకుంటే వ్యవస్థలు సక్రమంగా పని చేయవని, ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ప్రధాన భూమిక మీడియా పోషిస్తున్నధని అన్నారు. వ్యవస్థలలోని లోపాలను ప్రజలకు తెలియజేయడమే జర్నలిజం అని ఆ విధంగా మీడియా పనిచేయాలని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అన్నారు. మన న్యూస్ రీజినల్ న్యూస్ యాప్ గా ప్రజల్లో మంచి ఆదరణ పొందాలని ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే విధము గా పత్రిక విలేకరులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మన న్యూస్ ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు, మన న్యూస్ ఎండి చంద్రశేఖర్ విలేకరులు రమేష్ రెడ్డి మునిరాజా ద్వారకనాథ్ , ప్రతాపరెడ్డి ధనుంజయ రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు. మన న్యూస్ ఎండి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ మన న్యూస్ ఇండియా మొత్తం అన్ని భాషలలో లో వెలువడుతున్న మన న్యూస్ అప్ అని తెలియజేశారు.తెలుగు తమిళ్ కన్నడ మలయాళం హిందీ , ఇంగ్లీష్, ఒడిస్సా, ఇలా మన దేశమంతా అన్ని భాషలలో వెలువడుతున్న న్యూస్ ఛానెల్ మన న్యూస్ అని తెలిపారుమన చుట్టూ జరిగే వార్తల విశేషాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి ద బెస్ట్ ఫాస్టెస్ట్ రీజినల్ న్యూస్ అప్ మన న్యూస్ప్లే స్టోర్ లో అందుబాటులో ఉందనీ వెంటనే డౌన్లోడ్ చేసుకొని మీ చుట్టుపక్కల వార్తా విశేషాలను తెలుసుకోండనీ, మరియు ఇతరులకు తెలియజేయండి అని కోరారు. ప్లే స్టోర్ లో అందరూ డౌన్లోడ్ చేసుకోగలరునీ తెలియజేశారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు ఇద్దరు యువకులు మృతి

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 18



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని రాయల్ పబ్లిక్ స్కూల్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తగ్గువారిపల్లి పంచాయతీ సాయి నగర్ కు చెందిన బాబు కుమారుడు ఉమాపతి 14 సం అక్కడికక్కడే మృతి చెందాగా మరో యువకుడు శేఖర్ రెడ్డి కుమారుడు గౌతమ్ (బిటెక్) 21 మృతి చెందరు మృతి చెందిన వారిని స్థానిక బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# ఇంటివద్దకు వైద్యం పౌష్టికాహారం తీసుకోండి



స్వర్ణసాగరం బైరెడ్డిపల్లి ఫ్రిబ్రవరి 18:-

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లె మండలం తీర్థం PHC పరిధిలోని రామాపురం గ్రామంలో Dr.పద్మావతి ఆధ్వర్యంలో 'ఇంటి వద్దకే వైద్యం' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. డాక్టర్ మాట్లాడుతూ.. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ప్రతి నెలా రక్త పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. గుండె పోటు, క్యాన్సర్ వ్యాధుల గురించి వివరించారు. వ్యాధులు రాకుండా ఉండేందుకు సూచనలు, సలహాలు ఇచ్చారు.

# ఎన్ టి ఆర్ వైద్య సేవ ద్వారా సేవలందించడం లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు.



### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్.

### ఆరోగ్యమిత్ర లు పేషంట్ లకు వైద్య సేవలు అందించడంలో పూర్తి సహాయ సహకారాలు అందించండి.

చిత్తూరు, స్వర్ణసాగరం,ఫిబ్రవరి18

ఎన్ టి ఆర్ వైద్య సేవ ద్వారా సేవలందించడం లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.

మంగళవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం నందు ఎన్ టి ఆర్ వైద్య సేవ ట్రస్ట్ ద్వారా సేవలందించే ఆరోగ్య మిత్ర లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు, సి హెచ్ సి లు, నెట్వర్క్ ఆసుపత్రులలో ఎన్టిఆర్ వైద్య సేవ ట్రస్ట్ ద్వారా పేషంట్ లకు వైద్య సేవలు పొందడంలో ఆరోగ్యమిత్ర లు పూర్తి సహాయ సహకారాలు అందించి వారి తోడ్పాటును అందించాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం తగదని తెలిపారు. నెట్వర్క్ ఆసుపత్రులలో ఎన్టిఆర్ వైద్యసేవ ద్వారా వైద్య సేవలు పొందేందుకు వచ్చే పేషంట్ల నుండి సంబంధిత యాజమాన్యాలు నగదు రహిత వైద్యం అందించేలా ఆరోగ్యమిత్ర లు చర్యలు చేపట్టాలన్నారు. నగదు రహిత వైద్యం పొంది డిశ్చార్జ్ అయిన పేషంట్ల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకునేందుకు సంబంధిత ఏఎన్ఎం లకు సమాచారం అందించి వారి వారికి సంబంధించిన సమాచారాన్ని యాప్ నందు అప్ లోడ్ చేసేలా ఆరోగ్యమిత్ర లు సమన్వయం చేసుకోవాలని, ఈ విషయంలో మెడికల్ ఆఫీసర్ల సహకారంతో ముందుకు వెళ్లాలని ఎన్టిఆర్ వైద్య సేవ జిల్లా కో-ఆర్డినేటర్ డా.సుదర్శన్ ను ఆదేశించారు. ఆరోగ్య మిత్రలు సమయపాలన పాటించాలని, విధులను భాద్యతతో సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు.

# స్వామివారిని దర్శించుకున్న ఏపీ రాష్ట్ర కౌంటర్ ఇంటెలిజెన్స్ డిఐజి ప్రకాష్

కానిపాకం ఫిబ్రవరి 18 స్వర్ణ సాగరం



స్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర కౌంటర్ ఇంటెలిజెన్స్ డిఐజి ప్రకాష్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దర్శించుకున్న రాష్ట్ర కౌంటర్ ఇంటలిజెన్స్ డి.ఐ.జి ప్రకాష్ , ఐ.పీ.ఎస్ స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రసాద్, సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, కాణిపాక ఎస్సై ధరణిధర, తదితరులు ఉన్నారు

# మద్యం సేవించి వాహనం నడిపిన ముగ్గురికి జరిమానా విధించిన తవణంపల్లె ఎస్ఐ చిరంజీవి.



తవణంపల్లె స్వర్ణసాగరం ఫిబ్రవరి-18

తవణంపల్లె మండలంలో మద్యం తాగి వాహనాలు నడిపిన ముగ్గురికి జరిమానా పడిందని ఎస్ ఐ చిరంజీవి తెలిపారు. మంగళవారం మండలంలో చేపట్టిన వాహన తనిఖిలలో భాగంగా ముగ్గురు వ్యక్తులు మద్యం తాగి వాహనం నడిపినందున వారిని కోర్ట్ లో హాజరు పరిచినట్లు వివరించారు.వారికి చిత్తూరు సెకండ్ క్లాస్ కోర్ట్ ఒక్కొక్కరికి 10 వేలు చొప్పున జరిమానా విధించినట్లు తెలిపారు. ఎవరైనా సరే మద్యం సేవించి వాహనం నడిపిన యెడల కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ఐదేళ్ల తర్వాత అభివృద్ధి చూస్తున్నారు





### గుడిపాల మండలంలో రెండవ రోజు ప్రారంభోత్సవాల జోరు

### రూ.2.26 కోట్ల సిమెంట్ రోడ్లు, భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

స్వర్ణ సాగరం గుడిపాల ఫిబ్రవరి 18

చిత్తూరు గ్రామీణ ప్రజలు ఐదేళ్ల తర్వాత అభివృద్ధి పనులు చూస్తున్నారని గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల సందర్భంగా ప్రజల్లో ప్రభుత్వం పట్ల సంతృప్తికర భావన సంతోషాన్నిస్తుందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం గుడిపాల మండలంలో వరుసగా రెండవ రోజు మంగళవారం 2.26 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవాలు చేశారు. సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్ర మాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి ఫలితంగా రాష్ట్రంలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్న అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో గ్రామాల్లో ఒక్క అభివృద్ధి పని జరగలేదని కూటమి ప్రభుత్వంలో 8 నెలలకే కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నామన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కరించడమే తన లక్ష్యమని చెప్పారు. గ్రామాల ప్రజలు తమ సమస్యలను వినతుల రూపంలో అందిస్తే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. పలు గ్రామాల్లో అభివృద్ధి పను లను స్థానిక నాయకుల చేత రిబ్బన్ కట్ చేయించే ఎమ్మెల్యే తన ఉదారత చాటుకున్నారు. సి.బండపల్లి వద్ద ఆలయం నిర్మించాలని మహిళల కొరగా రూ.50వేలు సొంత నిధులను విరాళంగా అందించారు. వసంతాపురంలో జరిగిన కార్యక్రమంలో రాయితీపై మంజూరు చేసిన 9 గ్రాస్ కట్టర్ యంత్రాలను రైతులకు పంపిణీ చేశారు. మంగళవారం నాటి కార్యక్రమాల్లో కిల్లారిపల్లి, గుడిపాల లేఅవుట్, గుడిపాల, అడవిచేను, పాప సముద్రం, వెప్పలమానుచేను, సి.బండపల్లి, చిత్తపార గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, గుడిపాలలో రైతు భరోసా కేంద్ర భవనం, చిత్తపారలో సచివాలయ భవనం, పిల్లారికుప్పంలో నీటి శుద్ధి ప్లాంటును ప్రారంభించారు. కార్యక్రమంలో చిత్తూరు మేయర్ ఎస్ అముద, మండలం స్థాయి అధికారులు, నాయకులు సుబ్బానాయుడు, బాలాజీ నాయుడు, చిట్టిబాబు, సాంబశివ నాయుడు, హరి, సుమతి, అనిల్, సర్పంచులు, ఎంపీటీసీలు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ‘పుష్ప2’ ఫైనల్ కలెక్షన్స్.. ప్రకటించిన మేకర్స్

పుష్ప2 ఫైనల్ కలెక్షన్స్‌ను మేకర్స్ ప్రకటించారు. గతేడాది డిసెంబర్ 5న విడుదలైన ఈ చిత్రం ఇండియన్ బాక్సాఫీస్ వద్ద అనేక రికార్డులను రప్పా.. రప్పా.. రప్పా అంటూ దాటుకుంటూ వచ్చేసింది. 75 రోజుల్లో ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 1871 కోట్ల (గ్రాస్) వసూలు చేసినట్టు చిత్ర యూనిట్ వెల్లడించింది. 2024లో అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన సినిమాగా ‘పుష్ప 2’ నిలవడమే కాకుండా బాలీవుడ్ ఇండస్ట్రీగా నిలిచింది. సినిమా విడుదలైన ఆరు రోజుల్లోనే రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరిన తొలి భారతీయ మూవీగా పుష్ప2 రికార్డ్ క్రియేట్ చేసింది. ఇండియన్ సినిమా హిస్టరీలో అత్యధిక వసూలు సాధించిన చిత్రాల జాబితాలో ‘దంగల్’ (రూ.2024 కోట్లు) టాప్‌లో కొనసాగుతుంది. రెండో స్థానంలో ‘పుష్ప2’ (రూ. 1875 కోట్లు), మూడో స్థానంలో బాహుబలి–2 (రూ.1810 కోట్లు) ఉంది. తర్వాతి స్థానాల్లో ఆర్‌ఆర్‌ఆర్ (రూ.1387 కోట్లు), కేజీయఫ్– 2 (రూ.1250 కోట్లు), కల్కి 2898 ఏడీ (రూ.1153 కోట్లు), జవాన్ (రూ.1148 కోట్లు), పఠాన్ (రూ.1050 కోట్లు) వరుసగా ఉన్నాయి. ముఖ్యంగా పుష్ప2 సినిమాకు బాలీవుడ్‌లోనే అత్యధికంగా కలెక్షన్స్ వచ్చాయి. 100 ఏళ్ల బాలీవుడ్ చరిత్రలో పుష్పగాడికి ప్రత్యేక స్థానం దక్కింది. కేవలం హిందీ బెల్ట్‌లోనే రూ. 850 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. అక్కడ త్రీడీ వెర్షన్‌లోనూ ఈ చిత్రాన్ని ప్రదర్శించారు. అల్లు అర్జున్ హీరోగా దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన ఈ పాన్ ఇండియా మూవీ ఇండియన్ బాక్సాఫీస్ వద్ద గుర్తుండిపోయే రికార్డ్‌లను నమోదు చేసింది. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్‌లో కూడా ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ట్రెండింగ్‌లో కొనసాగుతుంది. ఓటీటీ కోసం రీలోడెడ్ వర్షన్ పేరుతో అదనం మరో 24 నిమిషాల సీన్లను కలిపారు. దీంతో ఈ మూవీ నిడివి మొత్తం 3 గంటల 40 నిమిషాలుగా ఉంది.






# ఒక్క సినిమాతో లెవెలే మారిపోయింది

గత శుక్రవారం మంచి అంచనాల మధ్య విడుదలైన హిందీ సినిమా.. చావా. లెజెండరీ కింగ్ ఛత్రపతి శివాజీ తనయుడు శంబాజీ మహరాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన చిత్రమిది. ఈ సినిమా ప్రోమోలన్నీ బాగున్నప్పటికీ.. విక్కీ మార్కెట్ స్థాయికి మించి ఖర్చు పెట్టి తీసిన భారీ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఏమాత్రం వర్కవుట్ అవుతుందో అన్న సందేహాలు ట్రేడ్ వర్గాల్లో వ్యక్తమయ్యాయి. అందులోనూ అన్ సీజన్ అయిన ఫిబ్రవరిలో ‘చావా’ ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో థియేటర్లకు రప్పించగలగా అన్న అనుమానాలూ కలిగాయి. కానీ ‘చావా’ బాక్సాఫీస్ దగ్గర అద్భుతాలు చేస్తోంది. తొలి వారాంతంలో వంద కోట్లకు పైగా వసూళ్లు కొల్లగొట్టింది. బాలీవుడ్లో పెద్ద పెద్ద స్టార్ల సినిమాలకు కూడా ఓపెనింగ్స్ పడిపోతుండగా.. విక్కీ చిత్రానికి తొలి వీకెండ్లో ఏ రోజూ 30 కోట్లకు తక్కువ కాకుండా వసూళ్లు రావడం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. సినిమాలో కంటెంట్‌కు తోడు.. విక్కీ స్టార్ పవర్ ఈ సినిమాకు బాగానే కలిసొస్తోంది.గత కొన్నేళ్ల నుంచి మంచి మంచి సినిమాలు, అదిరిపోయే పెర్ఫామెన్సులతో విక్కీ ప్రేక్షకాదరణ పెంచుకుంటూ వస్తున్నాడు. ‘సర్దార్ ఉద్దమ్ సింగ్’, ‘శ్యామ్ బహద్దూర్’ లాంటి చిత్రాల్లో విక్కీ నటనకు హిందీ ఆడియన్స్ ఫిదా అయిపోయారు. ఇప్పుడు ‘చావా’లో శంబాజీ మహారాజ్ పాత్రలో తన స్క్రీన్ ప్రెజెన్స్, యాక్టింగ్ వేరే లెవెల్ అని చెప్పాలి. ‘చావా’ థియేటర్లలో ప్రేక్షకుల భావోద్వేగాలు, స్టాండింగ్ ఒవేషన్లు చూస్తుంటే ఈ సినిమా, విక్కీ పెర్ఫామెన్స్ వారిని ఎంతగా కదిలిస్తున్నాయో అర్థమవుతుంది. విక్కీ పెర్ఫామెన్స్‌కు సంబంధించి కొన్ని వీడియో క్లిప్స్ కూడా సోషల్ మీడియాలో తెగ తిరుగుతున్నాయి. ఇప్పటికే మంచి నటుడిగా గుర్తింపు సంపాదించినప్పటికీ.. శంబాజీ పాత్రలో వీరత్వాన్ని, రౌద్ర రసాన్ని, భావోద్వేగాలను విక్కీ పండించిన తీరు అద్భుతం అనే చెప్పాలి.

# మరో లక్కీ ఛాన్స్ కొట్టేసిన ‘మిస్టర్ బచ్చన్’ భామ



రవితేజ హీరోగా.. హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన ‘మిస్టర్ బచ్చన్’ సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద బోల్తా పడిన భాగ్యశ్రీకి మాత్రం మంచి గుర్తింపు వచ్చింది. దీంతో ఈ సుందరి టాలీవుడ్‌లో ఆమె వరుస ఆఫర్లతో బిజీగా మారిపోయింది. తాజాగా ఈ భామ మరో క్రేజీ ఆఫర్ కొట్టినట్లు టాక్ వినిపిస్తుంది.కోలీవుడ్ స్టార్ హీరో సూర్య సరసన నటించేందుకు భాగ్యశ్రీకి ఆఫర్ వచ్చినట్లు సమాచారం. వెంకీ అట్లూరి దర్శకత్వంలో సూర్య ఓ సినిమా చేస్తున్నారని ఎప్పటి నుంచో టాక్ నడుస్తోంది. ఈ సినిమా కోసం భాగ్యశ్రీని హీరోయిన్‌గా అడిగినట్లు తెలుస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమాకి జివి ప్రకాశ్ సంగీతం అందించనున్నాడట. ఈ సినిమా ఈ ఏడాది మేలో పట్టాలెక్కనుందని టాక్. ఇక భాగ్యశ్రీ ప్రస్తుతం సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం ‘కాంత’ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాని రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్ఘీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. అంతేకాక.. మహేశ్ దర్శకత్వంలో రామ్ పోతినేని 22 చిత్రంగా తెరకెక్కుతున్న ప్రాజెక్ట్‌లో భాగ్యశ్రీ నటిస్తుంది. విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్‌లో వస్తున్న కింగ్‌డమ్ సినిమా కోసం ఈమెను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.

# అనుపమకు ‘డ్రాగన్’ బర్త్ డే గిఫ్ట్ అయ్యేనా

మలయాళ చిత్రం ‘ప్రేమమ్’ తో 2015లో చిత్రసీమలోకి అడుగుపెట్టిన అనుపమా పరమేశ్వరన్ ఈ దశాబ్ద కాలంలో దక్షిణాది భాషా చిత్రాలన్నింటిలోనూ నటించి నటిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. మలయాళ సినిమాల్లో తొలిసారి నటించినా... ఆ తర్వాత సంవత్సరమే ‘అ...ఆ’ తో తెలుగు రంగంలోకి అడుగపెట్టింది. అంతేకాదు... మలయాళంలో ‘ప్రేమమ్’లో చేసిన పాత్రనే తెలుగు రీమేక్ లోనూ చేసింది. ‘అగరొత్తుల కురులే వలగ విసిరేసి’ కుర్రకారు గుండెల్లో సెగలు రేపింది. అదే యేడాది ‘కోడి’ మూవీతో కోలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది.

దిల్ రాజ్ బ్యానర్ లో రూపుదిద్దుకున్న ‘శతమానం భవతి’ చిత్రం అనుపమా పరమేశ్వరన్ కు మంచి విజయాన్నే కాదు చక్కని పేరూ తెచ్చిపెట్టింది. ఈ సినిమా జాతీయ స్థాయిలో ఉత్తమ వినోదాత్మక చిత్రం అవార్డుతో పాటు రాష్ట్ర స్థాయిలో ఐదు నందీ అవార్డులనూ గెలుచుకుంది. ఆ తర్వాత అనుపమా తెలుగులో చేసిన చిత్రాలేవీ పెద్దంత కమర్షియల్ సక్సెస్ సాధించలేదు. కానీ తమిళ రీమేక్ వచ్చిన ‘రాక్షసుడు’ ఫర్వాలేదనిపించింది. ఇక మూడేళ్ళ క్రితం వచ్చిన ‘రౌడీ బాయ్స్’ నుండి అనుపమా కాస్తంత గ్లామర్ ట్రీట్ ఇవ్వడం మొదలెట్టింది. అప్పటి వరకూ పక్కింటి అమ్మాయిలా కనిపించిన అనుపమా కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్ గా మారిపోయింది. ‘కార్తికేయ –2’లో పద్ధతి గల పాత్ర చేసినా... ‘టిల్లు స్క్వేర్’ లో లిప్ లాక్స్ తో సందడి చేసేసింది. గ్లామర్ పాత్రలకు అనుపమా న్యాయం చేస్తుందని ఆ సినిమా నిరూపించింది. పద్ధతిగల పాత్రల మీదుగా అందాల ఆరబోతకు జండా ఊపేసిన అనుపమా పరమేశ్వరన్ ‘బట్లర్ ఫ్లై’ వంటి లేడీ ఓరియంటెడ్ థ్రిల్లర్ మూవీలోనూ నటించింది. అలానే థాట్ ప్రొవోకింగ్ షార్ట్ ఫిల్మ్ సైతం చేసింది. ఇప్పుడు కూడా తెలుగులో ‘పరదా’ సినిమాలో అర్థవంతమైన పాత్రను పోషించింది. ఇవే కాకుండా ‘బైసన్’, లాక్ డౌన్, పెట్ డిటెక్టివ్, మరీచిక’ వంటి సినిమాలలో అనుపమా నటిస్తోంది. ఫిబ్రవరి 21న రాబోతున్న ‘డ్రాగన్’లో అనుపమా పరమేశ్వరన్... ప్రదీప్ రంగనాథన్ సరసన నటించింది. ఇది కూడా యూత్ ఫుల్ ఎంటర్ టైనరే! ‘లవ్ టుడే’ తో ఇప్పటికే యూత్ ను అట్రాక్స్ చేసిన ప్రదీప్ రంగనాథన్ లేటెస్ట్ మూవీ ‘డ్రాగన్’ కూడా హిట్ అయితే... అది అనుపమకు అభిమానులు ఇచ్చిన బర్త్ డే గిఫ్ట్ అనుకోవచ్చు.

